
నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
శనివారం 15-2-2025 పేజీలు 12
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## ఇంటర్, టెన్త్ పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

### అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్

జిల్లాలో ఇంటర్మీడియెట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో పక్కాగా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని విద్యా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని ప్రజా రవాణాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసారు. రైల్వే గేట్లు వున్న గ్రామాల నుంచి విద్యార్థులు ముందుగా బయలుదేరేటట్లు చూడాలని తెలిపారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షా మిగతా 2లో

# స్థానిక ఎన్నికల్లో పోటీకి అడ్డంకులు తొలగింపు

### ఒకరికి పైగా వున్నా అర్హులే

### నిబంధన రద్దుపై గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం



(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)

పట్టణ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న ఇద్దరు పిల్లల నిబంధన ఇకపై వర్తించదని ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ (సవరణ) చట్టం - 2024 ప్రకారం, ఇప్పటివరకు అమలులో ఉన్న ఈ నిబంధనను రద్దు చేస్తూ న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం కూడా జరిగిపోయింది. ఈ సవరణ బిల్లు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆమోదం పొందిన తర్వాత, గవర్నర్ గోతపు ప్రతిభా దేవి ఫిబ్రవరి 5న దీనికి ఆమోదం తెలిపారు. అనంతరం ఈ నెల 11న గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా ప్రకటించారు.

**అవకాశాలు కోల్పోయేవారు అధికమే..**

ఇప్పటి వరకు, ఇద్దరు కన్నా ఎక్కువ పిల్లలు ఉన్నవారు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు ఉండేవి. ఈ కారణంగా పట్టణ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసేందుకు ఆసక్తి వున్నా.. ఇద్దరు లేదా అంతకంటే అధికంగా పిల్లలున్న వారు ఎన్నికల్లో పోటీచేయలేకపోయేవారు. ఈ కారణంగా రాజకీయంగా ఎదగలేనివారు చాలా మంది వున్నారు. ఒకవేళ పోటీచేసినా.. ప్రత్యర్థులు ఫిర్యాదులతో కోర్టులు చుట్టూ తిరిగే పరిస్థితి వుండేది. అయితే, కొన్ని కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఇప్పటికే అనర్హత కారణంగా పోటీ చేయలేకపోయిన ప్రజాప్రతినిధులకు, భవిష్యత్తులో రాజకీయ రంగ ప్రవేశం కోరుకునే వారికి కొత్త అవకాశాలు ఏర్పడ్డాయి.

**ప్రజాస్వామ్య బలోపేతానికే ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు**

ఈ మార్పు గురించి అధికారికంగా వివరిస్తూ న్యాయశాఖ సెక్రటరీ గోతపు ప్రతిభా దేవి మాట్లాడుతూ, 'ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించడం ప్రజాస్వామ్య బలోపేతానికి దోహదపడుతుంది. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయి' అని తెలిపారు.

**అందరూ ఎన్నికల బరిలోకి దిగొచ్చు..**

ఇప్పటి నుంచి పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. ప్రజాస్వామ్యంలో మరింత మంది ప్రజలు పాలక వ్యవస్థలో భాగస్వామ్యం కావడానికి ఇది ఒక కీలక నిర్ణయంగా మారనుంది. ఈ గెజిట్ విడుదలతో, త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో అనేక మంది అభ్యర్థులకు నూతన అవకాశాలు లభించనున్నట్టు తెలుస్తోంది.

# పారదర్శకంగా మెడికల్ కళాశాల ఖాళీల భర్తీ

### వదంతులు నమ్మి మోస పోవద్దు -పరిశీలనకు ప్రత్యేక కమిటీ : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్

పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 34 కేటగిరీలలో ఖాళీగా ఉన్న 244 పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చెయడం జరుగుతుదని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. పోస్టులు అమ్ముకుంటున్నారన్న వదంతులు తన దృష్టికి వచ్చిందని, అటువంటి వదంతులు ఎవ్వరూ నమ్మవద్దని, ఎవరూ ఎవరికీ డబ్బులు ఇచ్చి మోస పోవద్దని సూచించారు. ప్రభుత్వ నిభంధనల ప్రకారం నోటిఫై చేసిన పోస్టులను రోస్టర్ అనుసరించి మాత్రమె ఖాళీలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. నియామకం, మరియు ధృవపత్రాల పరిశీలనకు ఒక నోడల్ అధికారి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల మార్క్స్ లిస్టులు, అనుభవం మిగతా 2లో

# సామాన్యుల ఆర్థిక అభ్యున్నతికి సహకారం అందించాలి

### జిల్లా సమీక్షా సమావేశంలో బ్యాంకర్లకు సూచించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్

సామాన్యులు, రైతుల ఆర్థిక అభ్యున్నతికి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని, రుణ మంజూరు ప్రక్రియలో సరళతర విధానాలు పాటించాలని బ్యాంకర్లను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. జిల్లాలోని వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. స్వయం సహాయ సంఘాల సభ్యులకు అందించే రుణాలను సకాలంలో రెన్యువల్ చేయాలని, రైతులకు, ఎం.ఎస్.ఎం.ఈ. ఔత్సాహికులకు అండగా నిలవాలని సూచించారు. రుణ ప్రక్రియలో సరళతర విధానాలు అవలం బించాలని, దరఖాస్తుదారుకు వీలైనంత త్వరగా సమాధానం మిగతా 2లో

## శ్రీముఖలింగంలో మహా శివరాత్రికి

# పక్కా ఏర్పాట్లు చేయాలి

### ఈనెల 26 నుంచి మూడు రోజులుపాటు మహా శివరాత్రి మహోత్సవాలు

### రెవెన్యూ డివిజనల్ అధికారిణి సాయి ప్రత్యుష



శ్రీకాకుళం/జలుమూరు, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్

శ్రీముఖలింగేశ్వర ఆలయంలో శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పక్కాగా చేయాలని, గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని రెవెన్యూ డివిజనల్ అధికారిణి సాయి ప్రత్యుష అధికారులను ఆదేశించారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో మూడురోజులు నిర్వహించుచున్న మహా శివరాత్రి మహోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం శ్రీముఖలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ భక్తులు స్వామి వారి దర్శనం సమయంలో సమస్య లేకుండా చూడాలన్నారు. భక్తులు స్నానాలు చేయడానికి సరిపడిన నీటి నిల్వ చేయాలని, అలాగే త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముందుగానే అంతా వైరింగ్ పరిశీలన చేసుకోవాలని ఆదేశించారు. ఉత్సవాలు విజయవంతం చేయాల్సిన భాధ్యత అందరిపై ఉంటుందన్నారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ అండ్ బి రహదారులపై రోడ్డుకు ఇరువైపులా తుప్పలు సరిచేయాలని ఆదేశించారు. సిబ్బందికి ఇప్పటి నుండే విధులు కేటాయించాలన్నారు. 104, 108 వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రత్యేక వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, అలాగే అవసరమైన మందులు, సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్యం పై దృష్టి సారించి కావలసిన పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని డివిజనల్ పంచాయతీ మిగతా 2లో

## ఒక అడుగు స్థలం ఆక్రమణకు గురైనా..

# అధికారులపై చర్యలు తప్పవు

### ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్త వహించాలి

### విశాఖ డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు తగిన జాగ్రత్తలు వహించాలని, పటిష్టమైన పరిరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే వినతులకు సకాలంలో సమాధానం చెప్పాలని, సమస్యలను నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. సులభతర రీతిలో, స్నేహపూర్వక వాతావరణంలో రెవెన్యూ సేవలను అందించాలని హితవు పలికారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన విశాఖ డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్ లో ఫ్రీహోల్డ్, భూముల క్రమబద్ధీకరణ, ఆక్రమణల తొలగింపు, ఎన్.ఒ.సి. పత్రాల జారీ, సర్వే, మ్యుటేషన్ ప్రక్రియ, 22ఏ డీనోటిఫికేషన్, కోర్టు కేసులపై స్పందన, కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాల జారీ, ధృవీకరణ తదితర రెవెన్యూ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక వాతావరణంలో సేవలను అందించాలని సూచించారు. ప్రజలు పెట్టుకునే అర్జీలను తిరస్కరించినట్లయితే అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. కాలయాపన చేయకుండా పనులు చేయాలని చెప్పారు. భూముల క్రమబద్ధీకరణ విషయంపై ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించాలని సూచించారు. కోర్టు కేసుల విషయంలో త్వరితగతిన స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువల అన్యాక్రాంతాన్ని గుర్తించి తగిన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. కొత్తగా ఒక్క అడుగు స్థలం ఆక్రమణకు గురైనా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సర్వే, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, కలెక్టరేట్ ఏవో, ఇతర విభాగాల సూపరింటెండెంట్లు, వివిధ మండలాల తహశీల్దార్లు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

# పని వేళల్లో గ్రామ సచివాలయాన్ని మూసేశారు..




పాయకరావుపేట, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్

పాయకరావుపేట మండలం పి ఎల్ పురం గ్రామ సచివాలయం శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో తలుపులు మూసి గెడా పెట్టి ఉండడంతో పనులు నిమిత్తం కార్యాలయానికి వచ్చిన వారంతా వెనుతిరిగి వెళ్లారు.దీంతో పనివేళల్లో అందుబాటులో ఉండాల్సిన సిబ్బంది ఇలా తలుపులు మూసి నిర్లక్ష్యంగా వెళ్లిపోవటం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం సచివాలయంలో ఏడుగురు సిబ్బంది అందుబాటులో ఉండగా 5గురు మాత్రమే బయోమెట్రిక్ వేశారు.ఇందులో మహిళా పోలీస్,విలేజ్ సర్వేయర్ బయోమెట్రిక్ వెయ్యలేదు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ కాలెపు అరుణ్ కుమార్ 10.31 గంటలకు బయోమెట్రిక్ వేశారు.డిజిటల్ అసిస్టెంట్ షేక్ మున్నీర్ భాష 10.43 గంటలకు బయోమెట్రిక్ వేశారు. ఫిషరీస్ అసిస్టెంట్ కురుపల్లి వెంకటకృష్ణ 11.31 గంటలకు బయోమెట్రిక్ వేశారు. సిబ్బంది ప్రతి రోజు ఆలస్యంగా విధులకు రావడమే కాకుండా విధులు పట్ల కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. విషయం పై పంచాయతీ కార్యదర్శి అప్పల శివ రామ్ ను వివరణ కోరగా గ్రామాల్లో సర్వేకు వెళ్లే సిబ్బంది సచివాలయం తలుపులు మూసి వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. సకాలంలో విధులకు హాజరుకావాలని పలుమార్లు సిబ్బందికి తెలిపినట్లు తెలిపారు.ఆలస్యంగా విధులకు హాజరవుతున్న సిబ్బందికి ఆబ్సెంట్లు వేసినట్టు తెలిపారు.విలేజ్ సర్వేయర్ ను రీ సర్వే పనుల నిమిత్తం శ్రీరాంపురం వేయడంతో సమిత్వే సర్వే(గ్రామకంఠం భూములు సర్వే) కూడా ఆగిందని తెలిపారు.ఈ విషయం పై ఎంపీడీవో జయప్రకాశ్ రావు ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విశాఖలో మరో మానవ మృగం

### భార్యకు శృంగార వీడియోలు చూపిస్తూ వికృత చేష్టలు

### భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన బాధితురాలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్

విశాఖలో ఓ మానవ మృగం వికృత చేష్టలు బయట పడ్డాయి. భార్యకు శృంగార వీడియోలు చూపిస్తూ తనతో అలా సెక్స్ చేయాలంటూ భర్త వేధించిన దారుణ సంఘటన వెలుగు చూసింది. ఈ బాధలు భరించలేక బాధితురాలు ఆత్మహత్యకు పాల్పడింది. వివరాలిలా ఉన్నాయి. గోపాలపట్నంలోని వెంకటాపురం సమీప నందమూరినగర్కు చెందిన చిక్కాల వసంత (24) గతేడాది మార్చిలో ఎలక్ట్రీషియన్ అయిన నాగేంద్రబాబు (26)తో వివాహం జరిగింది. కొన్నాళ్ల పాటు కాపురం సజావుగానే సాగింది. నాగేంద్ర తన భార్య వసంతకు తరచూ పోర్న్ వీడియోలు చూపిస్తూ, తనతో విదేశీయుల తరహా సెక్స్ చేయాలంటూ వేధించేవాడు. అంతేకాకుండా పసర మందు తెచ్చి తనకు నూరిపెట్టాలంటూ ఒత్తిడి చేసేవాడు. మరో ప్రైవేట్ కంపెనీకి చెందిన లైంగిక సామర్థ్యం పెంపు మాత్రలు వాడుతుండే వాడు. నాగేంద్రలో పటుత్వ సామర్థ్యం లోపించిందని అలా మందులు వాడుతున్నాడా.. లేక అత్యుత్సామో తెలియక వసంత తరచూ బాధపడేది. ఈ వేధిపులు రాత్రాను ఎక్కువ అవుతుండడంతో ఇదే విషయాన్ని తన కుటుంబ సభ్యులకు వసంత తెలియజేసింది. అయితే భార్యభర్తల మధ్య అనేకం జరుగుతాయని, అంతా సర్దు కుం టుందంటూ వారు కూడా సర్ది చెప్పేవారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి కూడా నాగేంద్ర, వసంత మధ్య తగాదా చోటు చేసుకుంది. రాత్రి 10.45 సమయంలో వసంత తన గదిలో ఫ్యాన్కు ఉరేసుకుంది. అయితే ఆమెకు ఆరోగ్యం బాలేదంటూ నాగేంద్ర.. తన బంధువులకు ఫోన్ చెప్పగా వారంతా అక్కడకు చేరు కున్నారు. సమీప ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా వసంత అప్పటికే మృతి చెందిందని వైద్యులు ప్రకటించారు. వసంత కుటుంబ సభ్యులకు వచ్చిన అనుమానం మేరకు డయల్ 100కు కూడా ఫోన్ చేశారు. దీంతో గోపాలపట్నం పోలీసులు సంఘటన స్థలానికి మిగతా 2లో

# ప్రతిభ కళాశాలలో ఐటిడిఏ పీఓ పల్లెనిద్ర

### పాఠశాలలో రికార్డుల పరిశీలన

### విద్యార్థులతో సహపంక్తి భోజనం అశుతోష్ శ్రీవాత్సవ



సీతానగరం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్

పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ పల్లెనిద్ర కార్యక్రమాన్ని జోగమ్మపేట ప్రతిభ కళాశాలలో, బెలగాం ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమం పాఠశాలలో నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారివిద్యా ప్రమాణాలను తెలుసుకున్నారు. విద్యార్థినులతో సహపంక్తి భోజనం చేపట్టారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. జోగంపేట ప్రతిభా కళాశాలలో జేఈఈ, నీట్ కోసం చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి అందరూ మంచి ర్యాంకులు సాధించాలని తెలిపాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఎంపిడిఓ త్రివిక్రమరావు, ఎంఈఓ సూరి దేముడు, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఇంటర్, టెన్త్ పరీక్షలు..

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలలో తాగునీరు ఏర్పాటు చేయాలని అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు దగ్గరలోని జెరాక్స్ సెంటర్లను పరీక్షల సమయంలో మూసివేయాలని తెలిపారు. పరీక్షా పత్రాలకు, తనిఖీ బృందాలకు ఎస్కార్ట్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయా లని పోలీసు అధికారులకు తెలిపారు. పరీక్షల నిర్వహణ తనిఖీ చేయుటకు సిట్టింగు, ఫ్లయింగు స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని, పరీక్షల నిర్వహణ అనంతరం జవాబు పత్రాల బండిల్స్ సకాలంలో పంపించుటకు పరీక్షల నిర్వహణ అధికారులకు తపాలా శాఖ సిబ్బంది సహకరిం చాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఆయా శాఖలకు కేటాయించిన పనులను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలను సమర్దవంతంగా నిర్వహించాలని కోరారు. జిల్లా ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషను అధికారి బి. సుజాత ఇంటర్మీడియెట్ పరీక్షల వివరాలు తెలియజేస్తూ వచ్చే నెల 1 నుంచి 20వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు జరుగుతాయన్నారు. జిల్లాలో 34 సెంటర్లు ఏర్పాటుచేయడం జరిగిందని విద్యార్థులు పరీక్షా సమయానికి ముందుగా చేరుకోవాలని కోరారు. దేవరాపల్లి, కె.డి.పేట పరీక్షా కేంద్రాలలో అదనపు భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోనికి సెల్ ఫోనులు నిషేదమని, విద్యార్థులతో పాటు, సిబ్బంది ఎవరూ పరీక్షా కేంద్రంలోనికి తీసురాకూడదని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు నాయుడు పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లపై వివరిస్తూ జిల్లాలో 400 పాఠశాలలకు చెందిన 20774 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలకు జిల్లా లో ఏర్పాటుచేసిన 107 పరీక్షా కేంద్రాలలో హాజరుకానున్నారని తెలిపారు. వీరిలో 10435 మంది విద్యార్థులు , 10339 మంది విద్యార్థినులు ఉన్నారని మరియు వివిధ సబ్జెక్టులలో ఒకసారి ఫెయిలైన విద్యార్థులు 1268 ప్రకారం మొత్తం 22042 మంది పరీక్షలకు హాజరుకానున్నారని అన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయుటకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఆం.ప్ర. సార్వత్రిక విద్యా పీఠం ఆధ్వర్యంలో ఇంటర్మీడియెట్ పరీక్షలు మార్చి 3 నుంచి 15వ తేదీ వరకు ఉదయం 9.00 గం.ల నుంచి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు ఇంటర్మీడియెట్ పరీక్షలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ పరీక్షలకు 1769 మంది హాజరవుతారని మరియు పదవ తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి 28వ తేదీ వరకు ఉదయం 09.30 గం.ల నుంచి 12.30 గం.ల వరకు జరుగుతాయని 606 విద్యార్థులు హాజరు కానున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి జి.రవికుమార్, ఆర్.టి.సి.డిపోమేనేజరు కె.పద్మావతి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. ఇంద్రావతి, గ్రామవార్డు సచివాలయ అధికారి బి. నాగలక్ష్మి, మరియు పోలీసు, ఎలక్ట్రికల్, ట్రెజరీ, పంచాయతీ శాఖల అధికారులు హాజరైనారు.

# శ్రీముఖలింగంలో మహా శివరాత్రికి..

(మొదటి పేజీ తరువాయి)

అధికారికి ఆదేశించారు. మీ మీ శాఖలకు సంబంధించి యాత్రకు అవసరమైన సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా శాఖల నుండి ఏర్పాట్లు చేయాలని కోరారు. శానిటేషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిందేనని ఆర్ డబ్ల్యుఎస్ అధికారులను ఆర్డీఓ ఆదేశించారు. భక్తులకు తాగునీరు ఏర్పాట్లు చేయాలన్నారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ బి.ఆర్.బి.వి. ప్రసాద్ పట్నాయక్ మాట్లాడుతూ దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ సి సి కెమెరాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ రోప్ పార్టీ లోపల నిర్దేశించిన వాళ్ళు మాత్రమే ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జె. రామారావు, ఎంపిడిఓ అప్పలనాయుడు శ్రీముఖలింగేశ్వర స్వామి దేవాలయం ఈఓ ప్రభాకరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి ఐ వి రమణ, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో మరో మానవ మృగం

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుని వివరాలు ఆరా తీశారు. వసంత మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కేజీహెచ్కు తరలిం చారు. వసంత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు విచారిస్తున్నామని సీఐ గొలగాని అప్పారావు తెలిపారు. ఇదిలా ఉంటే వచ్చే నెల తమ కుమార్తె పెళ్లి రోజుందని, ఈలోగానే ఘోరం జరిగిపోయిందని వసంత తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

# సామాన్యుల ఆర్థిక అభ్యున్నతికి సహకారం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాలని, పదేపదే బ్యాంకుల చుట్టూ తిప్పించుకోరాదని హితవు పలికారు. ఏదైనా సందర్భంలో దరఖాస్తును తిరస్కరిస్తే దానికి గల కారణాలను దరఖాస్తు దారుకు వివరించాలని సూచించారు. వ్యవసాయ, విద్యా సంబంధిత రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. పారిశ్రామిక ఔత్సాహికులకు, స్వయం ఉపాధి పొందే వారికి అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో భాగంగా వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల గురించి సమీక్షించారు. లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నాబార్డు ద్వారా అందే ఆర్థిక సాయం, అమలయ్యే ప్రాజెక్టులు, గృహ రుణాల మంజూరు, బ్యాంకు లింకేజీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, ఆర్.బి.ఐ. ప్రతినిధులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, వ్యవసాయ, పశుసంవర్ధక అధికారులు, డీఆర్డీఏ, యూసీడీ పీడీలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మెడికల్ కళాశాల ఖాళీల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

తదితర అంశాల ఆధారంగా మెరిట్ లిస్టు ప్రకటించడం జరుగుతుందని, మెరిట్ లిస్టు ప్రకారమే తుది జాబితా ప్రకటించి భర్తీ చెయడ0 జరుగుతుందని కలెక్టర్ వివరించారు. వదంతులను, రూమర్లను నమ్మవద్దని, ఎవరైనా డబ్బులు అడిగినట్లు తెలిస్తే కళాశాల ప్రిన్సిపాల్ కు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వారిపై కటిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# పోర్టును సందర్శించిన నాగాలాండ్ విద్యార్థులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్న్యూస్




అధ్యయన యాత్రలో భాగంగా నాగాలాండ్ విశ్వవిద్యాలయం, కోహినూర్ క్యాంపస్, వాణిజ్య విభాగం విద్యార్థులు శుక్రవారం విశాఖపట్నం పోర్ట్ ను సందర్శించారు. విద్యార్థులను పోర్ట్ అధికారులు సాదరంగా స్వాగతించారు. పోర్ట్ లో ఉన్న ఆర్థిక అవకాశాలు, దిగుమతి-ఎగుమతి సౌకర్యాలు, పోర్ట్ నిర్వహణ విధానాలు గురించి అధికారులు వివరించారు. ప్రపంచ వాణిజ్యంలో పోర్ట్ పాత్ర, మౌలిక వసతులు, సముద్ర అనుసంధానం, ఆధునిక మౌలిక సదుపాయాలు, కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం తదితర అంశాలను పోర్ట్ అధికారులు విద్యార్థులకు వివరించారు. కస్టమ్స్ క్లియరెన్స్, గోదాముల నిర్వహణ, షిప్పింగ్ విధానాలు వంటి ముఖ్యమైన రంగాలకు సంబంధించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు అంతర్జాతీయ వాణిజ్యం, పోర్ట్ నిర్వహణపై అవగాహన పెంచే విలువైన సమాచారాన్ని పోర్ట్ అందించింది. పోర్ట్ అధికారులు ఇచ్చిన ఆతిథ్యం అందించిన విలువైన సమాచారం పట్ల విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కలెక్టర్, జేసీ చేతుల మీదుగా రెవెన్యూ డైరీ ఆవిష్కరణ



విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్న్యూస్

జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 ఏడాది రెవెన్యూ డైరీని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జేసీ కె. మయూర్ అశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ప్రెసిడెంట్, సెక్రటరీలతో కలిసి సంబంధిత డైరీని ఆవిష్కరించి అందుబాటులోకి తీసుకొచ్చారు. జిల్లాలోని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాల అధికారుల ఫోన్ నెంబర్లు, ఎమెర్జెన్సీ నెంబర్లు, పరిపాలనాపరమైన అంశాలపై సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర వివరాలను డైరీలో పొందుపరిచినట్లు రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవో పి. శ్రీలేఖ, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ త్రినాధరావు, కార్యదర్శి రమేశ్, స్టేట్ సెక్రటరీ డి. రాజేందర వర్మ, జిల్లా వైస్ ప్రెసిండెంట్లు శ్యామ్ ప్రసాద్, శైలజ, సిటీ ప్రెసిడెంట్ నియోగ్, హౌస్ బిల్డింగ్ సొసైటీ రవిశంకర్ హౌస్ ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ మోడలింగ్‌పై 'గీతం' వర్క్‌షాప్



విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్న్యూస్:

పాఠశాల స్థాయి విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, ఆర్కిటెక్చర్ పట్ల అవగాహన పెంచడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పేపర్ మోడలింగ్‌పై ప్రత్యేక వర్క్‌షాప్‌ను శుక్రవారం నిర్వహించారు. ప్రముఖ ప్యాకేజింగ్ డిజైన్ నిపుణుడు జాతీయ స్థాయి సంస్థలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం గల అరుణ్‌దేశాయ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పేపర్ మోడలింగ్‌పై అవగాహన కలిగించారు. అనంతరం విద్యార్థులతో ఆసక్తి కలిగించేలా పేపర్ మోడలింగ్‌లను దగ్గర ఉండి తయారు చేయించారు. నౌసేనాబాగ్ కేంద్రీయ విద్యాలయంతో పాటు పోలాక్స్, ఇంటెలి తదితర పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. పేపర్ ఉపయోగించి వివిధ రకాల ఆకృతులు, నిర్మాణాలను రూపొందించడం ద్వారా ఆర్కిటెక్చర్‌పై కొత్త అవగాహన పొందారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ ప్రొఫెసర్ విభూతి సత్యదేవ్ మాట్లాడుతూ ఈ తరహా వర్క్‌షాప్‌ల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయవచ్చునన్నారు.

# దామోదరం సంజీవయ్య సేవలు ఆదర్శనీయం

## ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు ర్పించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్న్యూస్:

మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు ఆదర్శనీయమని, ఆయన జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కొనియాడారు. ఆయన సమాజానికి అందించిన సేవలు శ్లాఘనీయమని పేర్కొన్నారు. దేశంలో, రాష్ట్రంలో వివిధ పదవులు అధిరోహించిన ఆయన భావితరాలకు మార్గదర్శకులుగా నిలిచారని, ఆయన సేవలను, గొప్పతనాన్ని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రముఖమైన సంస్థలకు ఆయన పేరు పెట్టాయని గుర్తు చేశారు. సబ్బవరంలో దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ ఉన్న విషయం మనందరికీ విధితమే అన్నారు. మంచి పరిపాలనా దక్షత కలిగిన నేతగా, ముందుచూపు కలిగిన నేతగా ప్రసిద్ధిగాంచారని పేర్కొన్నారు. శుక్రవారం సంజీవయ్య 104వ జయంతిని పురస్కరించుకొని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఇతర అధికారులు సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాష్ట్రానికి, దేశానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శ్రీదేవి, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, ఆర్బీఐ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ విశాఖ జిల్లా అధ్యక్షులు పరుశరామరాజుతో గంకల అప్పారావు యాదవ్ భేటీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్న్యూస్:

బీజేపీ విశాఖ జిల్లా అధ్యక్షులు పరుశరామరాజును విశాఖ జిల్లా బీజేపీ పార్లమెంటరి వైస్ ప్రెసిడెంట్ గంకల అప్పారావు యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా పలు విషయాలపై చర్చించారు.పార్టీ అభివృద్ధికి,పార్టీ జిల్లాలో చెప్పటాల్సిన సంస్థాగత విషయాలపై చర్చించారు.ఇందులో భాగంగా తిరుపతి శ్రీ వారి ప్రసాదాన్ని గంకల అప్పారావు అందజేశారు.పార్టీ అభివృద్ధికి,పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి ఉత్తర నియోజకవర్గం తరపున గంకల్ల అప్పారావు యాదవ్ విశేష కృషి చేశారని కొనియాడారు.

# పరీక్షలు పాస్ చేస్తామని భారీగా నగదు వసూలు

## - బొత్స చైతన్య కుమార్ అరెస్టు - పట్టణ సిఐ సతీష్ కుమార్

బొబ్బిలి, ఫిబ్రవరి 14, మేజర్న్యూస్:

బి టెక్ పరీక్షలు పాస్ చేస్తామని భారీగా నగదు వసూలు చేసిన బొత్స చైతన్య కుమార్ ను శుక్రవారం అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ కె సతీష్ కుమార్ తెలిపారు.ఈ మేరకు సిఐ విలేకరులతో మాట్లాడుతూ 10.07.2024 దిన అందిన ఫిర్యాది మేరకు చింతల జయప్రకాశ్ నాయుడు తండ్రి చంద్రమౌళేశ్వరరావు వయస్సు 21, వెలమవారి వీధి, బొబ్బిలి ఇచ్చిన ఫిర్యాదు అనగా తాను బి టెక్ ఫెయిల్ అయినట్లు, ఫిర్యాదిని బి టెక్ లో పాస్ చేయడానికి ఒక సబ్జెక్టుకి ఎనిమిది వేలు చొప్పున, 13 సబ్జెక్టులకు సుమారు 9,00,000/- దఫదఫాలుగా, ఫిర్యాది మరియు ఫిర్యాది తండ్రి అకౌంట్ నెంబర్ల నుండి బొత్స చైతన్య కుమార్ అకౌంట్ కి సుమారు 12,00,000/- డబ్బును ఫిర్యాది వేసినట్లుగా తెలియపరచినాడు. తరువాత ఫిర్యాది పాస్ అవ్వకపోవడంతో, తాను మోసపోయినట్లుగా గ్రహించి వారిపై రిపోర్టు ఇచ్చినాడు. దానిపై కేసు నమోదు చేసి విచారణ లో భాగంగా, తేదీ 14.02.2025 దీన పట్టణ సిఐ ఈ కేసులో ముద్దాయి అయిన బొత్స చైతన్య కుమార్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

## పార్టీ బలోపేతమే ప్రధానం,.. ఎమ్మెల్యే బోనెల



పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 14 ( మేజర్ న్యూస్):

పార్టీ అభివృద్ధి కోసం పాటుపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే బోనల విజయ్ చంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మండలంలోని డోకి సెల కార్యకర్తలతో మాట్లాడి వారి కష్టసుఖాలను నేరుగా తెలుసుకున్నారు. గడిచిన ఐదేళ్లు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రతి కార్యకర్త ఎంతో మనోధైర్యంగా ఉండి నేడు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని వారింట్లో పెద్ద కొడుకుగా చాలా మన అవుతానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆశాభం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ప్రతి తెలుగు తమ్ముడు శ్రామికుల పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని రానున్న రోజుల్లో నామినేటెడ్ పదవులు కేటాయింపు పారదర్శకంగా చేపడుతానని హామీ ఇచ్చారు.

# పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయ గౌరిని గెలిపించండి..



నరసన్నపేట ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్:

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీమతి కోరెడ్ల విజయ గౌరీ ని మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించవలసినదిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర ఉపాధ్యాయులను కోరారు. నరసన్నపేట మండలము లో ఉన్న హై స్కూల్ ఉపాధ్యాయులను, కళాశాలలో ఉన్న లెక్చరర్సను, అధ్యాపకులను శుక్రవారం కలిశారు. ప్రభుత్వ రంగంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేసిన, అలుపెరగని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయ గౌరీని గెలిపించాలని కోరారు. అదే విధముగా జలుమూరుమండలంలో జిల్లా యుటిఎఫ్ ప్రతినిధి పొందూరు అప్పారావు పిడిఎఫ్ అభ్యర్థి విజయ గౌరీ గెలుపుకు ప్రచారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజాపు దమయంతి, జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠ రావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధీర్, ఆదినారాయణ, కోశాధికారి పూతి కృష్ణారావు, తిరుమల రావు పాల్గొన్నారు.

# మాడవీధుల్లో సిసి రోడ్డు నిర్మాణం..

## ముందుకొచ్చిన హెట్టిరో.. సంతోషం వ్యక్తం చేస్తున్న ఉపమాక గ్రామస్తులు

నక్కపల్లి, ఫిబ్రవరి 14: మేజర్ న్యూస్:




మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు సందర్భంగా రథోత్సవం జరిగే మాడవీధుల్లో భక్తుల సౌకర్యార్థం సిసి రోడ్ నిర్మాణానికి మండలంలోని ఎన్. నరసాపురం వద్ద ఉన్న హెట్టిరో యాజమాన్యం ముందుకు వచ్చింది.! చైర్మన్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి దృష్టికి గ్రామస్తులు ఆలయ పెద్దలు తీసుకువెళ్లడంతో స్పందించిన ఆయన 30 లక్షల రూపాయలతో 650 మీటర్లు సిమెంట్ రోడ్ నిర్మించేందుకు అంగీకరించారు. ఈ మేరకు శుక్రవారం హెట్రో పెద్దలు సేఫ్టీ విభాగం ఉపాధ్యక్షులు ఎస్. కుల్లయ్య రెడ్డి, అకౌంట్స్ జీఎం ఎం. సుబ్బారెడ్డి, హెచ్ఆర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం. రాజారెడ్డి ల చేతుల మీదుగా ఉపమాక దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు పూజా కార్యక్రమంలో అనంతరం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ఇప్పటికే మండలంలోని అనేక ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం ఆ గ్రామ ప్రజల అవసరాల రీత్యా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించడం జరిగిందని చెప్పారు. విద్యా వైద్య త్రాగునీటి రంగాలతో పాటు రహదారి నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మండలంలోని ప్రజల అవసరాలను గుర్తించి అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ రావడం జరుగుతుందని అన్నారు. నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికంగా నిధులు కేటాయిస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని చెప్పారు. రానున్న కాలంలో చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి నక్కపల్లి మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కంపెనీ సహకారంతో సీఎస్ఆర్ నిధులు ద్వారా గ్రామాల అవసరతలను గుర్తించి అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. అటు ఉద్యోగులు కార్మికులు భద్రత తోపాటు అన్ని రంగాలను సక్రమమైన రీతిలో నడిపించడం జరుగుతుందని, అందుకు చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి నిత్యం ఆలోచిస్తున్నారని అన్నారు. ఈ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ,ఎంపిటిసి కొలనాటి బుజ్జి, కొప్పిశెట్టి వెంకటరమణ, తోట అప్పారావు, తోలేటి శీను, కొంకుపూడి దొరబాబు, కక్కిరాల శ్రీను కోరుకొండ వరహాలు, సి ఎస్ ఆర్ ప్రతినిధి చింతల శ్రీను, తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలలో రక్తహీనత లేకుండా చేయాలి.

**-రక్తహీనత ఉన్న గర్భిణీలకు అదనపు న్యూట్రికిట్ల పంపిణీ.**

**-జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ టీ.కనకదుర్గ.**



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 14, (మేజర్ న్యూస్).**

పార్వతీపురం మన్యం జిల్లాలో గర్భిణీలలో రక్తహీనత లేకుండా చర్యలు తీసుకునేందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి ఆదేశాలు చేసినట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.కనకదుర్గ తెలిపారు. శుక్రవారం ఆమె గుమ్మలక్ష్మీపురంలో పల్లెనిద్రలో భాగంగా స్థానిక ఏపీ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో రాత్రి బస చేసిన అనంతరం భద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఇప్పటివరకు 1670 మంది రక్తహీనతతో బాధపడుతున్న గిరిజన గర్భిణీలను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో గుర్తించామని, వీరికి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు, అదనంగా అధిక పౌష్టిక ఆహారంతో కూడిన న్యూట్రి కిట్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ న్యూట్రి కిట్లలో ప్రకృతి వ్యవసాయంతో ఎటువంటి పురుగు మందులు ఎరువులు లేకుండా స్థానిక రస్తా కుంటుభాయి కృషి విజ్ఞాన కేంద్రంలో తయారు చేస్తున్న ఐదు రకాల పౌష్టిక ఆహారాలను అందిస్తున్నామని అన్నారు. వీటిని మిల్లెట్స్ తో తయారు చేస్తున్నారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత లేకుండా ఉండేందుకు ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అలాగే పార్వతీపురం మన్యం జిల్లాలో మరుగుదొడ్లు లేని అంగన్వాడి కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వం నిధులతో 469 మరుగుదొడ్లను నిర్మించేందుకు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. అలాగే 512 అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీటి కోసం మంచినీటి బావిలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వీటిని ఈ నెలాఖరులోగా అంగన్వాడీ కేంద్రాల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం కింద 11 అంగన్వాడీ కేంద్రాలకు నిధులు మంజూరు అయ్యాయని, వీటిని సీతంపేట, కురుపాం, పార్వతీపురం, సాలూరు ప్రాజెక్టుల పరిధిలో నిర్మాణం చేపడతామని అన్నారు. అలాగే పార్వతీపురం మన్యం జిల్లాలో 4 ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం కింద 12 అంగన్వాడి కేంద్రాలకు కూడా నిధులు మంజూరు అయ్యాయని వీటిని త్వరలో నిర్మాణాలు చేపడతామని ఆమె తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో ఎక్కడైనా ఎటువంటి పొరపాట్లు జరిగితే అటువంటి సిబ్బందిపై తక్షణ చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం సమయానుకూలంగా విధులు నిర్వహించి చిన్నారులకు విద్యాభివృద్ధికి సేవలందించాలని ఆమె కోరారు. ఈమె వెంట భద్రగిరి ఇంచార్జి సిడిపిఓ రాజ్యలక్ష్మి, ఎంఈఓ బి. చంద్రశేఖర్, సూపర్వైజర్ల రేవతి, ఈశ్వరమ్మ, శ్రీదేవి, దౌలత్ ఉన్నిసా తదితరులు ఉన్నారు.

## దోమల మందు పిచికారి



**మునగపాక ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాకలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, లపై సర్పంచ్ దిమ్మల అప్పారావు, మరియు పాలకవర్గం ప్రత్యేక దృష్టితో శుక్రవారం కాలువల్లో పూడికతీత పనులు దగ్గరుండి తీయించి, దోమల మందు పంచాయతీ సిబ్బందిచే పిచికారి చేస్తున్నామని సర్పంచ్ అప్పారావు తెలిపారు, అలాగే వీధిలైట్ లు పోయిన స్థానంలో కొత్త గా లైట్లు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు

## కంచిలి మండల డిజిటల్ అసిస్టెంట్స్ అధ్యక్షునిగా జగదీష్

**కంచిలి ఫిబ్రవరి 14(మేజర్ న్యూస్)**

శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలంలో పంచాయతీ సెక్రటరీ గ్రేడ్-6 (డిజిటల్ అసిస్టెంట్స్ )మండల స్థాయి యూనియన్‌ను ఏర్పరచడం జరిగింది. అధ్యక్షులుగా పసుపులేటి జగదీష్ ,జనరల్ సెక్రెటరీగా లంక ప్రశాంత్, ట్రెజరర్ గా చింతాడ రాజ్ కిషోర్ ఆర్గనైజేషన్ కార్యదర్శిగా మాదిన నవీన ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మండలంలోని డిజిటల్ అసిస్టెంట్స్ సమస్యలను పరిష్కరించడం, వారి సంక్షేమం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్స్ ఎదుర్కొనే ప్రతీ సమస్యకు యూనియన్ కట్టుబడి ఉంటుంది అని హామీ ఇచ్చారు. వీరిని ఎంపీడీవో తిరుమల రావు గారు అభినందించారు.

## నగరపంచాయతీలో పేదలకు నివాసయోగ్యమైన స్థలంలో ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

**-తహశీల్దార్ కార్యాలయం వద్ద వామపక్షాలు ధర్నా**



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**

నగరపంచాయతీలో పేదలకు నివాసయోగ్యమైన స్థలంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. నెల్లిమర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం సిపిఐ నాయకులు మొయిద పాపారావు, సిపిఎం సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కాళ్ల అప్పలసూరి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రవిశంకర్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరపంచాయతీలో గత వైసిపి ప్రభుత్వం 1800 మందికి నివాసయోగ్యం కాని కొండపై ఇళ్ల పట్టాలు ఇచ్చారని అక్కడ ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేకపోతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం తక్షణమే పాత పట్టాలను రద్దు చేసి నివాసయోగ్యమైన స్థలంలో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనకల పద్మనాభం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గిజబలో కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు రద్దు

**-ఎంపీడీవో పైడితల్లి, ఏపీవో గౌరీనాద్ లు,వెల్లడి -"సూర్య" దినపత్రిక వార్తకు స్పందన - తోటపల్లి, కె ఆర్ ఎన్ వలస, గ్రామా ల్లో కాంపౌండ్ వాల్స్ పనులు రద్దు-మిగిలిన పంచాయితీలో యధా విధిగా కాంపౌండ్ వాల్స్ నిర్మాణం... ఎంపీడీవో పైడితల్లి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి14, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని గిజబ గ్రామ పంచాయితీతోపాటు, తోట పల్లి, కె ఆర్ ఎన్ వలస, గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టనున్న కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులు రద్దు చేయడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని మరియు ఉపాధి హామీ పథకం ప్రోగ్రా%శీ% అధికారి జి పైడితల్లి, మండల ఉపాధి హామీ పథకం ఏ పీ ఓ మండల గౌరీనాద్ లు వెల్లడించారు. ఈమేరకు కాంపౌండ్ వాల్స్ నిర్మాణ%శీ% పనులు రద్దుకు సంబంధించిన వివరాలను శుక్రవారం తెలియ జేశారు. ఈనెల11వ తేదీన సూర్య దినపత్రికలో గిజబ గ్రామ పంచాయ తీలో అంగన్వాడీ భవన నిర్మాణం పనులు పూర్తికాకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణమా అనే వార్తకు స్పందించిన అధికారులు కాంపౌండ్ వాల్ నిర్మాణ%శీ% పనులు రద్దు చేశా రు. అదేవిధంగా తోటపల్లి గ్రామ పంచాయతీలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సంబంధించి స్థల సమస్య కారణంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు రద్దు చేశామని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు. అదేవిధంగా సుంకి పంచాయతీ పరిధిలోని కె.ఆర్ అండ్ వలస గ్రామములోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం కాంపౌండ్ వాల్ ఎనభై శాతం ఉన్న మేర నేపథ్యంలో కాంపౌండ్ వాల్ నిర్మాణంకు సంబం ధించిన పనులు రద్దు చేశామని తెలిపారు. మూడు గ్రామ పంచాయ తీల్లో కాంపౌండ్ వాల్స్ నిర్మాణ%శీ% పనులు రద్దు చేసిన విషయమును జిల్లా అధికారులకు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు.

## వెంగలరాయ సాగర్ ఆయకట్టు మిగులు జలాలు మాగ్రామాలకు ఇచ్చే చర్యలు చేపట్టాలి మ్మెల్యే విజయ్ చంద్రకి వినతి పత్రం.



**సీతానగరం ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్**

మండలంలోని కోట సీతారాంపురం, పూనుబుచ్చింపేట, జానుమల్లువలస, గాదెలవలస గ్రామాలకు బొబ్బిలి నియోజకవర్గంలో కలవరాయి, వాకాడవలస, అన్నంనాయుడు వలస గ్రామాలకు వెంగలరాయ సాగర్ అదనపు ఆయకట్టు మిగులు జలాలు వచ్చే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయా గ్రామాల టిడిపినాయకులు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు వినతిపత్రం అందజేశారు.ఆయాగ్రామాల పరిదిలోగల చెరువులు నింపుటకు మమారు 20 సం.గా ప్రతిపాదనలు చేస్తున్న పరిష్కారం జరగడం లేదని తెలిపారు. కలవరాయి, వాకాడవలస గ్రామాలలో భూ సేకరణ జరిగి రైతులు సొమ్ము పంపిణీ చేసియున్నారని, మధ్య మధ్యలో కాలువలు తీసి అసంపూర్తిగా పనులు నిలుపుదల చేశారన్నారు. ఆయా గ్రామాల భూములలో నీటివసతి సదుపాయాలు లేక పంటలు పండడం లేదన్నారు. ఎమ్మెల్యే గారు దయచేసి వెంగళరాయ అదనపు ఆయకట్టు మిగులు జలాలును మా గ్రామాల చెరువులలో నీటిని నింపేందుకు నిధులు మంజూరు చేయించిగ్రామాల రైతులఅభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, ఎంపీటీసీలు, నీటి వినియోగదారుల సంఘ అభ్యర్థులు

## ఈనెల18న వల్లరిగుడబలో ఉచిత మెగా వైద్యశిబిరం

**-గ్రామపంచాయతీ సర్పంచ్ రౌతు గోవిందనాయుడు వెల్లడి - రాగోలు జెమ్స్ హాస్పిటల్ వైద్యులచే తనిఖీలు -పరిసర గ్రామాల ప్రజలు వైద్య శిబిరము సద్వినియోగం చేసుకోవాలి -జెమ్స్ హాస్పటల్ ఏరియా మేనేజర్ రమేష్, పి ఆర్ ఓ రాజు వెల్లడి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని వల్లరి గుడబ గ్రామంలో ఈనెల18వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహించడం జరుగుతోందని గ్రామపంచాయతీ సర్పంచ్ రౌతు గోవి%శీ%దనాయుడు తెలిపారు. ఈమే రకు శ్రీకాకుళం జిల్లా రాగోలు జేమ్స్ హాస్పిటల్ కి చెందిన వైద్యులు ఉచి త మెగా వైద్య శిబిరంలో పాల్గొని తనిఖీలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఈవైద్య శిబిరంలో గుండె వ్యాధులు, ఎముకులు మరియు కీళ్ల సంబంధిత వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు,సంబంధిత వ్యాధులపై ఉచిత మెగా వైద్య శిబి రంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ గోవింద నాయుడు తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరము ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించనున్నామన్నారు. వైద్య శిబిరంలో ఆపరేషన్ లు అవ సరమైన వారికి రాగోలు జెమ్స్ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీపథకం ద్వారా ఉచితంగా చేయడం జరుగు తుందని వెల్లడించారు. ఉచిత మెగా వైద్య శిబిరమును వల్లరిగుడబ గ్రామముతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## బలహీన వర్గాల అభ్యున్నతకి సంజీవయ్య కృషి

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**



బలహీన వర్గాల అభ్యున్నతికి దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఎనలేని కృషి చేశారని కమిషనర్ కె అప్పలరాజు చెప్పారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం దామోదరం సంజీవయ్య 104 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ సంజీవయ్య నిడంబర జీవితాన్ని గడిపి అందరికీ ఆదర్శంగా నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## సాఫ్ట్వేర్ ఇంజనీరు హత్య కేసును చేధించిన తెర్లాం పోలీసులు



**విజయనగరం బ్యూరో , ఫిబ్రవరి14 , మేజర్ న్యూస్ :**

తెర్లాం మండలం నెమలాం గ్రామ శివార్ల వద్ద ఫిబ్రవరి 10న జరిగిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కోనారి ప్రసాద్ (28సం.లు) హత్య మిస్టరీని చేధించి, హత్యకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 10న నెమలాం గ్రామానికి చెందిన కోనారి ప్రసాద్ (సాఫ్ట్వేర్ ఇంజనీరు) హత్య కేసును చేధించి, అదే గ్రామానికి చెందిన (ఎ-1) కోనారి అచ్చుతరావు (ఎ-2) కోనారి శివకృష్ణ లను అరెస్టు చేసినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. మృతుడు తండ్రి కోనారి సన్యాసిరావు ఏ సన్యాసి (48సం.లు) ఇచ్చిన ఫిర్యాదుపై తెర్లాం పోలీసులు కేసు నమోదు చేసారన్నారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన పోలీసులు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యారెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కే.నారాయణరావుల ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారన్నారు. విచారణలో నిందితులు (ఎ-1) కోనారి అచ్చుతరావు (32 సం.లు), (ఎ-2) కోనారి శివకృష్ణ (27 సం.లు),మరణించిన కోనారి ప్రసాద్ దగ్గరి బంధువులన్నారు. (ఎ-1) కోనారి అచ్చుతరావు భార్య వెంకటలక్ష్మితో మృతుడు కోనారి ప్రసాద్ కు వివాహేతర సంబంధం ఉన్నట్లుగా తెలిసిందన్నారు. మృతుడు కోనారి ప్రసాద్ తరుచూ (ఎ-1) కోనారి అచ్చుతరావు ఇంటికి వస్తూ, అతని భార్యతో మాట్లాడడం, ఫోనులు చేసుకోవడం చేస్తుండేవారన్నారు. (ఎ-2) కోనారి శివకృష్ణ వదిన వెంకటలక్ష్మి ప్రవర్తనపై అనుమానంతో, ఆమె వాట్సాప్ చాట్స్ ను వెబ్ ద్వారా లాగిన్ అయి, వెంకటలక్ష్మి , మృతుడు కోనారి ప్రసాద్ మధ్య కొన్ని వాట్సాప్ అశ్లీల సందేశాలను జరుగుతున్నట్లుగా గుర్తించి, వాటిని స్క్రీన్ షాట్స్ తీసి, తన అన్నయ్య (ఎ-1) కోనారి అచ్చుతరావుకు చూపి, వారిరువురి మధ్య వివాహేతరసంబంధం ఉన్నట్లుగా నిర్ధారణకు వచ్చి, కోనారి ప్రసాద్ ను ఎలాగైనా హత్య చేయాలని నిర్ణయించుకొని, సమయం కోసం వేచి చూసారన్నారు. ఈ క్రమంలో బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పని చేస్తున్న కోనారి ప్రసాద్ ఫిబ్రవరి 7న గ్రామంలోకి వచ్చినట్లుగా (ఎ-1) కోనారి అచ్చుతరావు విశాఖపట్నంలో ఉంటున్న తన తమ్ముడు (ఎ-2) కోనారి శివకృష్ణకు ఫోనులో సమాచారం తెలపగా, శివకృష్ణ ఫిబ్రవరి 9న నెమలాం గ్రామానికి వచ్చాడన్నారు. మృతుడు కోనారి ప్రసాద్ (ఎ-1) కోనారి అచ్చుతరావు ఇంటికి వచ్చి ఫిబ్రవరి 10న తన మేనమామ ఇంటికి బూరిపేట గ్రామం వెళ్ళుతున్నట్లుగా నిందితులకు తెలపగా, తిరుగు ప్రయాణంలో తమకు సమాచారం ఇచ్చినట్లయితే తాము గ్రామ శివార్లలోని పొలాల వద్ద కలుద్దామని తెలిపారన్నారు.మృతుడు కోనారి ప్రసాద్ బూరిపేట గ్రామానికి వెళ్ళి ఫిబ్రవరి 10న తిరిగి నెమలాం గ్రామానికి బయలుదేరినట్లుగా ఎ-1 కోనారి అచ్చుతరావుకు సాయంత్రం 6-28 గంటల సమయంలో ఫోను చేసి తెలిపాడన్నారు. అనంతరం, తోటపల్లి కాలువ వద్దకు చేరుకొని మరోసారి ఫోను చేయగా, తాము రేవడి పొలాల్లో ఉన్నట్లుగా తెలపగా, కోనారి ప్రసాద్ అక్కడకు చేరుకొని, వారిని కలిసారన్నారు. నిందితులులు (ఎ-1) కోనారి అచ్చుతరావు, (ఎ-2) కోనారి శివకృష్ణ లు ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం కోనారి ప్రసాద్ తలపై కర్రతో కొట్టగా, ప్రసాద్ పరిగెత్తుకొంటూపారిపోతూ, కాలువలో పడిపోగా, మళ్లీ నిందితులు అక్కడకు చేరుకొని, కోనారి ప్రసాద్ తలపై కర్రలతో మోది, హత్య చేసారన్నారు. అనంతరం, ఆధారాలు లభించకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో మృతుడు కోనారి ప్రసాద్ మొబైల్ ఫోను, వ్యవసాయ బావిలో పడేసారన్నారు. అనంతరం, మృతుడు ప్రసాద్ శవాన్ని నిందితులు ఇరువురు రహదారి మీదకు తీసుకొని వచ్చి పడవేసి, అతని ప్రక్కగా అతను డ్రైవ్ చేస్తూ వచ్చిన మోటారు సైకిలును డ్యామేజ్ చేసి, రహదారిపై పడేసి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేసారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బొబ్బిలి డిఎస్పీ జి. భవ్య రెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కే.నారాయణరావు, తెర్లాం ఎస్ఐ బి.సాగర్ బాబు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది క్రియాశీలకంగా పని చేసి, హత్య కేసు కొద్ది రోజుల వ్యవధిలోనే మిస్టరీని చేధించారన్నారు. ఈ కేసులో కోనారి ప్రసాద్ ను హత్య చేసిన (ఎ-1) కోనారి అచ్చుతరావు (ఎ-2) కోనారి శివకృష్ణ లను అరెస్టు చేసి, ఇరువురి మొబైల్ ఫోనులను, బావిలో పడేసిన మృతుడి మొబైల్ ఫోను, హత్యకు వినియోగించిన కర్రలను సీజ్ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో సమర్ధవంతంగా పని చేసి, కేసు మిస్టరీని చేధించుటలో క్రయాశీలకంగా పని చేసిన డిఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు, తెర్లాం ఎస్ఐ బి.సాగర్ బాబు, కానిస్టేబుళ్ళు నాగరాజు, పృద్వీరాజ్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రధానం చేసారు.

## ఎంఎస్ఎంఇ సర్వేకి వ్యాపారులు సహకరించాలి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**

ఎంఎస్ఎంఇ సర్వేకి వ్యాపారులు సహకరించాలని కమిషనర్ కె అప్పలరాజు కోరారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధిలో శుక్రవారం సచివాలయ కార్యదర్శులు నిర్వహిస్తున్న మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్ సర్వేని కమిషనర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, చర్చిలు, మసీదులు, దేవాలయాల మినహా చిన్న, పెద్ద కమర్షియల్ ట్రేడులన్నింటి వివరాలను ఈ సర్వేలో పొందుపరిచి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని చెప్పారు. సర్వే వల్ల ఆయా వ్యాపార సంస్థలకు శిక్షణ, ఉపాధి, ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు.

## పీసా చట్టాన్ని గిరిజనులు వినియోగించుకోవాలి.

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 14, (మేజర్ న్యూస్).**



జియమ్మ వలస మండల పరిషత్ కార్యాలయంలో పీసా చట్టంపై ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎస్. రమేష్ మాట్లాడుతూ,1964 పంచాయతీరాజ్ చట్టంతో సమానంగా గిరిజన ప్రాంతాల ప్రజలకు పీసా చట్టం ద్వారా అనేక హక్కులను ప్రభుత్వం కల్పించిందన్నారు. షెడ్యూల్డ్ గ్రామల్లో పీసా చట్టం కు విశిష్ట అధికారాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. గ్రామపంచాయతీలో ఏ కార్యక్రమాన్ని అయినా గ్రామ సభ ఆమోదిస్తేనే పంచాయితీ సభ్యుల తీర్మానాలు చెల్లుబాటు అవుతాయని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో అటవీ సంపద, మైనింగ్, నీటిపారుదల సహజ వనరులు మొదలైన వాటిపై పంచాయితీ సభ్యుల తీర్మానం తో పాటు గ్రామైఖ్య సంఘాల తీర్మానాలకు కూడా అంతే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ద్రాక్షిని, కొండచిలుకాం, కొండ నిడగల్లు బల్లేరు, టికెజమ్మ ,గోర్లి, గోర్లి వలస, కూటాం, పాండ్రసింగి తదితర గ్రామాల నుండి మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు

# చైతన్య భవనం ప్రారంభోత్సవం












**ఆనందపురం ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్**

హరే కృష్ణ వైకుంఠం -గంభీరం -ఐఐఎం రోడ్ , చైతన్య భవనం ప్రారంభోత్సవం- శ్రీ శ్రీ రాధా కృష్ణ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహొత్సవం14 వతేది నుంచి 18 వ తేదీ ఫిబ్రవరి 2025 వరకు మహొత్సవం-కార్య క్రమ వివరాలుమొదటి కార్యక్రమము 14-02-2025 సాయంత్రం 5 గంటల 30 నిముషములకు వాస్తు యజ్ఞం తో ప్రారంభించడం జరిగింది .వాస్తు హోమం ప్రాముఖ్యతఈ హోమం "గృహప్రవేశ" సమయంలో జరుగుతుంది. ఇల్లు కట్టడం వల్ల 3 రకాల దోషాలు (పాపాలు) వస్తాయి.1. భూమిని త్రవ్వడం - దీని కారణంగా చాలా పురుగులు చనిపోతాయి.2. కలపను కత్తిరించడం - ప్రకృతి ప్రభావితమవుతుంది. ఎందుకంటే వృక్షాలు కూడా జీవన వర్ణపటంలో దిగువన ఉన్న జీవులు.3.రాళ్లు పగలడం - రాళ్లలో దుష్టశక్తులు ఉండే అవకాశం ఉంది. ఈ హోమం చేస్తే ఇంట్లో ఐశ్వర్యం, ఆరోగ్యం, శాంతి చేకూరుతుంది.ఈ దోస నివారణార్థం వాస్తు హోమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమమును హరే కృష్ణ మూవ్మెంట్ ప్రధాన పూజారి శ్రీ గుణ భద్ర దాస వైస్ ప్రెసిడెంట్ ఇస్కోన్ బెంగళూరు , శ్రీ కులశేఖర దాస మరియు శ్రీ శ్రీవాస దాస గారు శ్రీమాన్ నిష్కించిన భక్త దాస గారు ప్రెసిడెంట్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో 300 మంది భక్తులు పలుగున్నారు . ఈ కార్యక్రమము అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది .విశ్వక్సేన ఆరాధన, శ్రీ సంగ్రహరణ, మట్టి తవ్వడం, వాస్తు మండల పూజ మరియు హోమం ద్వారా కరణ్యాస, అగన్యాస, ఆచారాలు అనుసరించబడ్డాయి. సోమ హోమం. ఈ విధంగా ప్రతిష్ఠాపన వేడుకలో భాగంగా అనేక రోజువారీ వివిధ ఆచారాలు నిర్వహించబడతాయి.రేపు నిర్వహించు ముఖ్య కార్యక్రమాలు .15-02-2025 ఉదయం 8 గంటలకు ధాన్యాధివాసం, జలాది వాసం మరియు మనోమన శాంతి యజ్ఞం15-02-2025 సాయంత్రం 5 గంటల 30 నిముషములకు క్షీరాది వాసం, ఛాయాది వాసం, నిత్య యజ్ఞం .లఈ కార్యక్రమములో పాలుగుని శ్రీ శ్రీ రాధా కృష్ణుని కృపకు పాత్రులు కాగలరని శ్రీ అంబరీష దాస గారు ఈ పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేయుచున్నారు ఇట్లుశ్రీ యదురాజ దాసహరే కృష్ణ వైకుంఠం , గంభీరం , ఐఐఎం రోడ్9010611108

## మధ్యాహ్న భోజన పథకం ను పరిశీలిస్తున్న తహసిల్దార్ ఆదిమహేశ్వరరావు



**మునగపాక ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులు వడ్డించే ఆహార పదార్థాలను రుచి చూసి భోజనం చేశారు, అలాగే మంచినీరు పరిశీలించారు, మెనూ ప్రకారం నాణ్యతలో ఎక్కడ రాజీ లేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనమును అందించాలని తహసిల్దార్ ఆదేశించారు, ఈ కార్యక్రమంలో హై స్కూల్ కమిటీ చైర్మన్ ఆడారిసూర్యచంద్రరావు,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## పరీక్షలు వేళ ఆందోళన వద్దు



**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్):**

పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా ,మానసికంగా ఎదుర్కోవాలని పరీక్షల సమీపిస్తున్న వేళ ఆందోళనకు గురికావద్దని దీనివల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని డోకి శీల పిహెచ్సి వైద్యురాలు ఐశ్వర్య అన్నారు. మండలంలోని డోకి శీల గ్రామంలో గల గిరిజన ఆశ్రమం పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మమేకమయ్యారు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పరీక్షల భయంతో మానసికంగా ఆందోళనకు గురి కావద్దని సూచించారు అలాగే వేసవికాలం సమీపిస్తున్నాంతో వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఎప్పటికప్పుడు గ్లూకోస్ ను ఉపయోగించాలన్నారు అలాగే పౌష్టికాహారం తీసుకోవాలని నిద్ర కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం ఈ సందర్భంగా సిక్ రూమ్ పాటు విద్యార్థుల యొక్క మానసిక స్థితిగతులను పరీక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల వార్డెన్ తో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

## నరేంద్రపురం రెవెన్యూ గ్రామంలో రీ సర్వే



**మునగపాక ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్**

మండలంలో నరేంద్రపురం గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే పనులను శుక్రవారం తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు పరిశీలించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రీ సర్వేలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, రెవెన్యూ రికార్డులో ఉండే విధంగా సరిహద్దుల విషయంలో సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ పడాల్, వీఆర్వో మురళి, పవన్ కుమార్, సర్వేయర్లు అప్పలనాయుడు, రెవెన్యూ సిబ్బంది, వైస్ ఎంపీపీ భోజ వెంకటలక్ష్మి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## సంజీవయ్య ప్రేరణతో ముందుకు సాగాలి

**-విద్యార్థులకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**




**పార్వతీపురం, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :**

దామోదరం సంజీవయ్య స్ఫూర్తి, ప్రేరణతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని దామోదరం సంజీవయ్య చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలను వేసి ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా, దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య పనిచేయడం గర్వకారణమని అన్నారు. అతి పిన్నవయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కిందని ప్రసంశించారు. నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ పరిస్థితులను లెక్కచేయకుండా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఇంగ్లీషులో మంచి పట్టు సాధించి అనర్గళంగా మాట్లాడేవారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించిన సంగతిని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తితో అనుకున్న లక్ష్యసాధనకు కృషిచేసి విజయపథాన్ని అధిరోహించాలని కోరారు. ఆయన సూచించిన మార్గంలో అందరూ నడవాలని, ఆదర్శంగా తీసుకొని ఉన్నత పదవులు సాధించాలని పిలుపునిచ్చారు. సంజీవయ్య చేసిన సేవలకు స్మారకంగా హైదరాబాదులో ఒక పార్కును నెలకొల్పారని, తద్వారా ఇటువంటి మహానుభావులను ప్రతి రోజూ స్మరించుకునే అవకాశం లభిస్తుందని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత మాట్లాడుతూ సాదారణ కుటుంబంలో జన్మించి, చిరుద్యోగం నుంచి ఆయన పయనం ప్రారంభమైందని అన్నారు. అనంతరం లా పట్టా చేతపుచ్చుకొని బార్ కౌన్సిల్ లో నమోదు చేసుకున్నారని తెలిపారు. ఆ తదుపరి రాజకీయ రంగ ప్రవేశం చేసి ఆంధ్ర రాష్టానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసారని కొనియాడారు. ఆయన ప్రేరణతో యువత ముందుకు సాగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యస్.కృష్ణ, కె.ఆర్.ఆర్.సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, కలెక్టర్ కార్యాలయ వివిధ విభాగాల పర్యవేక్షకులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, సంక్షేమ సహాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు ప్రజలకు అందాలి

**-డి ఎల్ డి ఓ ప్రత్యేక అధికారి రామన్**



**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 14 ( మేజర్ న్యూస్):**

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు పూర్తిస్థాయిలో అందాలని ఇందులో అధికారి యంత్రాంగం కీలకపాత్ర పోషించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డిఎల్డిఓ ప్రత్యేక అధికారి రమేష్ రామన్ అన్నారు. మండల పర్యటనలో భాగంగా శుక్రవారం అయినా పెద్ద బండపల్లిలో పర్యటించారు. తొలిత గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి చెత్త నుంచి సంపద కేంద్రాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు అలాగే గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం ద్వారా గర్భిణీలకు అందుతున్న పౌష్టికాహారము కేంద్రాలకు వస్తున్న చిన్నారులు యొక్క స్థితిగతులు వారి యొక్క ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు అనంతరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మమేకమై పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు అనంతరం మధ్యాహ్న భోజన పథకం యొక్క నాణ్యతను పరిశీలించారు స్వయంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన వడ్డించారు ఈ పర్యటనలు ఆయనతోపాటు ఇన్చార్జ్ ఎంపిడిఓ జివి రమణమూర్తి సిబ్బంది ఉన్నారు.

## పట్టణ సాంగిక సంక్షేమ వసతి గృహంలో లో పల్లెనిద్ర కార్యక్రమం.




**పార్వతీపురం , ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :**

పల్లె నిద్ర లో బాగంగా పార్వతీపురం పట్టణంలో అంబేత్కర్ కాలనీలో ప్రభుత్వ సాంగిక సంక్షేమ బాలుర వసతి గృహం లో గురువారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా డివిజనల్ డవలప్ మెంట్ అధికారి జిల్లా పాఠశాలవసతి గృహం లో లో రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. చదువులో ఏ మేర పట్టు సాధించారు అనే దానిపై పలు ప్రశ్నలు వేసి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనశాలకు వెళ్లి విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. రానున్న పదవ తరగతి పరీక్షలు దృష్ట్యా ఇప్పటినుంచే విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు. అనంతరం శుక్రవారం ఉదయం పెదబొండపల్లి పాఠశాల లను పరిశీలించి విద్యపై విద్యార్థులు కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ కుప్పిలి దుర్గా ప్రసాద రావు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో ధాన్యం,బియ్యం బస్తాలను ధ్వంసం చేసిన ఏనుగులు

**-శ్రీవెంకట గాయత్రి రైస్ మిల్లులో ధాన్యం బస్తాలు ధ్వంసం చేసిన కరిరాజులు-ఏనుగులు సంచారంతో భయ భ్రాంతులు వ్యక్తం చేస్తున్న స్థానికులు-పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని నాగూరు గ్రామంలోని శ్రీవెంకట గాయత్రి రైస్ మిల్లులో గురువారం రాత్రి ఏనుగులు గుంపు ప్రవేశించి మిల్లులో ఉన్న ధాన్యము బస్తాలతో పాటు బియ్యం బస్తాలను ధ్వంసం చేశాయి. దీంతో తీవ్ర నష్టాలకు గుర య్యామని శ్రీవెంకట గాయత్రి రైస్ మిల్ యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. బలిజిపేట మండలం పెద్దింపేట గ్రామంతో పాటు, మండల పరిధిలోని శివ్వాం, కొత్తూరు తదితర గ్రామాల్లో సంచరించిన ఏనుగుల గుంపు గురువారం రాత్రి నాగూరు గ్రామంలోకి ప్రవేశించి శ్రీవెంకట గాయత్రీ రైస్ మిల్ ఆవరణలో ఉన్న ధాన్యము, బియ్యం, బస్తాలను ధ్వంసం చేశాయి. ఏనుగుల గుంపు నాగూరు గ్రామ పరిసరాల్లో సంచరి స్తుండముతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఏనుగుల గుంపు సంచరిస్తుండ డంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు భయాందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఈప్రాంతం నుంచి తక్షణమే ఏనుగుల గుంపును తరలించేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## బీజేపీ విశాఖ జిల్లా అధ్యక్షులు పరుశరామరాజు తో గంకల అప్పారావు యాదవ్ భేటీ



**అక్కయ్యపాలెం ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్**

బీ జె పీ విశాఖ జిల్లా అధ్యక్షులు పరుశరామరాజును విశాఖ జిల్లా బీజేపీ పార్లమెంటరి వైస్ ప్రెసిడెంట్ గంకల అప్పారావు యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా పలు విషయాలపై చర్చించారు. పార్టీ అభివృద్ధికి, పార్టీ జిల్లాలో చెప్పటాల్సిన సంస్థాగత విషయాలపై చర్చించారు. ఇందులో భాగంగా తిరుపతి శ్రీ వారి ప్రసాదాన్ని గంకల అప్పారావు అందజేశారు. పార్టీ అభివృద్ధికి, పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి ఉత్తర నియోజకవర్గం తరపున గంకల్ల అప్పారావు యాదవ్ విశేష కృషి చేశారని కొనియాడారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలోకి

**-బిజెపి తీర్థం పుచ్చుకున్న వైసిపి ఎంపీటీసీ నిమ్మక భాస్కరరావు, తదితరులు-జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనువాస రావు,జిఎల్ పురం బిజెపి అధ్యక్షులు దివాకర్ ల ఆధ్వర్యంలో చేరిక-ఎంపీటీసీ భాస్కరరావు తదితరుల కు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ద్వారపురెడ్డి**





**గరుగుబిల్లి, ఫిబ్రవరి14, మేజర్ న్యూస్:**

గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ ఎంపీటీసీ సభ్యులు నిమ్మక భాస్కరరావుతో పాటు పలు కుటుంబాల వారు వై ఎస్ ఆర్ కాంగ్రె స్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. మండల పరిధిలోని చిలకాము గ్రామంలో పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీ టీసీ సభ్యులు నిమ్మక భాస్కర రావుతో పాటు పలు కుటుంబాల వారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు నిమ్మక భాస్కరరావుతో పాటు, వారి అనుచరులకు మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాసరావుతో పాటు, గుమ్మలక్ష్మీపురం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దింటి దివాకర్ లు భారతీయ జనతా పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా జరి గిన సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని కురుపాము నియోజ కవర్గంలో మరింత బలోపేతం చేసేం దుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.! ఎస్సై ఎం రాజేష్ .



**సీతానగరం ఫిబ్రవరి 14 మేజరు న్యూస్**

మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని ఎస్ఐ ఎం రాజేష్ జిల్లా ఎస్పీ ఆదేశాలతో మండలంలో సుభద్ర సీతారాంపురం గ్రామంలో మాదక ద్రవ్యాల అనర్థాలను వివరిస్తూ, మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని యువతీ యువకులతో పాటు గ్రామస్తులుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూమాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు భవిష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుందని . ప్రారంభించిన అలవాట్లు విద్యార్థుల భవిష్యత్తుపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తుంది అన్న విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఇప్పుడు చాలా వరకు మాదక ద్రవ్యాల అలవాటుకు స్నేహితుల ప్రోద్బలం, ఒత్తిడి, ఉత్సుకత వంటి కారణాలతో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని . మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విచక్షణ కోల్పోయి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు వాటిని కొనుగోలు చేసేందుకు దొంగతనాలు పాల్పడి, దురదృష్టవశాత్తు చట్టం ముందు దోషులుగా మారుతున్నారన్నారని. విద్యార్థులు విద్య పైనే దృష్టి పెట్టాలని చక్కని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తమ సమయాన్ని వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ లకు అలవాటు పడి విలువైన సమయాన్ని పాడు చేసుకోవద్దని, ఇంటర్నెట్ ను మంచి విషయాలు తెలుసుకునేందుకు మాత్రమే వినియోగించుకోవాలని యువతకు, విద్యార్థులకు ఆయన ఈ సందర్భంగా సూచించారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ పెద్దలు .గ్రామస్తులు. యువతీ. యువకులు .పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రబీ పంట రుణాలు సిద్ధం డిసిసిబి సూపర్వైజర్ గణేష్

**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్):**



మండలంలో గల ప్రాథమిక పరపతి సంఘాల ద్వారా రైతులకు అవసరమైన రబీ పంట రుణాలు ఇచ్చేందుకు డిసిసిబి సిద్ధంగా ఉందని ఆ శాఖ సూపర్వైజర్ పి గణేష్ అన్నారు. ఆసక్తి గల రైతులు వారి పూర్తి వివరాలు దరఖాస్తు ఆధార్ లోన్ నెంబరు తదితర సమాచారంతో పిఎస్సీలకు అందివాలని అలాగే గతంలో తీసుకున్న రుణాలు సక్రమంగా వడ్డీతో పాటు చెల్లిస్తే త్వరగా రబీ సీజన్ కూడా పంట రుణాలు మంజూరు చేస్తామని అన్నారు శుక్రవారం అయినా మండలంలోని పెద బండపల్లి పిఏసిఎస్ లోని రబీ సీజన్ కు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల యొక్క వివరాలు దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు 39 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని ఎందుకోసం 50 లక్షల రూపాయలు పంట రుణాలు కింద మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ఏడాది రబీ సీజన్తో పోలిస్తే ఈ ఏడాది పంట రుణాల డిమాండ్ కాస్త తగ్గిందని తెలిపారు. సకాలంలో అసలుతో పాటు వడ్డీను చెల్లిస్తే సొసైటీలు మరింత బలపడతాయని అన్నారు రైతుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తయిందని తీసుకున్న రుణాలు కూడా నేరుగా రైతుల ఖాతాలోనే జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఆయనతోపాటు సీఈఓ

## శ్రీ విద్య సర్వమాంగళ పీఠం అధ్యాత్మిక కేంద్రం గా ముందడుగు

**-ప్రముఖ నాడీ జ్యోతిష్యులు మురపాక కాళిదాసు శర్మ**

**పార్వతీపురం, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :**

ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతూ శ్రీవిద్య సర్వమంగళ పీఠాధిపతి ప్రముఖ నాడీ జ్యోతిష్యులు మురపాక కాళిదాసు శర్మ ఆధ్వర్యంలో లోక కళ్యాణం కోసం నిత్యం యజ్ఞ యాగాదులు నిర్వహిస్తున్న నేపథ్యంలో సద్గురు అనుగ్రహం తో పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రప్రథమంగా స్థానిక దుర్గాచెట్టు శ్రీ విద్య సర్వమంగళ దేవి పీఠ ప్రాంగణంలో సుమారు 18అడుగులు శ్రీ మేధా దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ట నిమిత్తం శుక్రవారం ఉదయం శంఖుస్థాపన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రముఖ భగవద్గీత ఉపాసకులు కంచుమోజు రామ్మోహన్ మాస్టర్ గాయత్రి ఉపాశకులు జల్లు బాబ్జి స్వామి అయ్యప్ప స్వామి సేవకులు సీతారాం స్వామి విశ్వకర్మ సేవాసంఘ పెద్దలు బురగాన రంగా పీఠం భక్తులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**-జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కర రావు**






**పార్వతీపురం,ఫిబ్రవరి14, మేజర్ న్యూస్ :**

మాతాశిశు ఆరోగ్య కార్యక్రమాలను పక్కాగా నిర్వహించి,గర్భిణీ లకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. ఆశా నోడల్ అధికారులకు శుక్రవారం ఎన్జీఓ హోమ్ లో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ గర్భిణీ లను మొదటి త్రైమాసికంలోపే నమోదు,ఆరోగ్య పరీక్షలు పూర్తిచేయాలన్నారు. గర్భిణీ నమోదు నుండి ప్రసవానంతరం వరకు,అలాగే బిడ్డ జన్మించినప్పటి నుండి మాతాశిశు ఆరోగ్య కార్యక్రమాలు పూర్తి స్థాయిలో చేపట్టాలన్నారు.గర్భిణీ నమోదు శాతం,టిడి టీకా రెండు డోసులు నెల వ్యవధిలో,ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు క్రమం తప్పకుండా,నిర్దేశించిన వ్యవధిలో గర్భిణీ ఆరోగ్య తనిఖీలు,బర్త్ ప్లానింగ్ పక్కగా నిర్వహించాలన్నారు. హైరిస్క్ సమస్యలున్న గర్భిణీ లను సకాలంలో గుర్తించి నిశితమైన పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కాన్పు సమయానికి ఎట్టి పరిస్థితుల్లోనూ రక్తహీనత సమస్య ఉండరాదని,ఐరన్ మాత్రలు పౌష్టికాహారం సరిగా తీసుకునేలా చూడాలన్నారు. గిరిశిఖర, మారుమూల గ్రామాలకు చెందిన గర్భిణీ లను ముందస్తుగానే గర్భిణీ వసతి గృహాల్లో చేర్పించాలన్నారు. పిహెచ్సీ ల్లో సాధారణ ప్రసవాలు మెరుగు పడేందుకు చర్యలు చేపట్టాలన్నారు. బిడ్డకు గంటలోపే తల్లి పాలు తప్పనిసరి అని అన్నారు. వ్యాధినిరోధక టీకాలు షెడ్యూలు ప్రకారం వేయాలన్నారు. ఆరు నెలల నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు వారానికి రెండు మార్లు ఐరన్ సిరప్ వేయించాలన్నారు. మాతాశిశు వైద్య సేవలన్నీ ఎప్పటికప్పుడు ఆర్సిహెచ్, హెచ్ఎమ్ఐఎస్ పోర్టల్స్ లో నమోదు చేయాలని,అలాగే ఇ-ఆశ యాప్ లాగిన్ అయి వివరాలు ఆశ కార్యకర్తలు నమోదు చేసేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అంగన్వాడీ,సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేసి మాతాశిశు మరణాలు సంభవించకుండా కృషి చేయాలన్నారు. ఎన్సీడీ,స్కూల్ హెల్త్,లెప్రసీ,టీబి,ఫీవర్ సర్వే లు పారదర్శకంగా నిర్వహిస్తూ అనారోగ్య సమస్యలను సకాలంలో గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ ఎం. నారాయణరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ కెవిఎస్ పద్మావతి,జిల్లా ప్రోగ్రాం అధికారులు టి. జగన్మోహనరావు, పిఎల్. రఘుకుమార్, ఎం.వినోద్,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి,డిపిఓ లీలారాణి,డిఎస్ఓ శంకర్,డిసిఎం విజయలత తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డవరం "వి ఆర్ పి" పై విచారణ నిర్వహించిన ఏపీ ఓ అప్పలరాజు.



**కొయ్యూరు ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :**

మంప్రి వాడ పంచాయతీ దొడ్డవరం ఎన్ఆర్జీఏస్ లో విఆర్ పీ జుర్రా సత్తిబాబు గత కొంత కాలంగా పలు అవకతవకలకు పాల్పడుతున్నారంటూ సర్పంచ్, గ్రామస్తులు, ఉపాధి కూలీలు ఆరోపణలు చేయడం విదితమే... ఈ క్రమంలో గురువారం సర్పంచ్ మరియు తెలుగుదేశం నాయకులు "వి ఆర్ పీ" విధులలో పాల్పడుతున్న అక్రమాలు తెలియ పరుస్తూ అతడిని విధులనుంచి తొలగించి కొత్త వారిని నియమించాలని మండల అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా దొడ్డవరం లో ఎమ్ పీ డి ఓ ఏస్ కే వి ప్రసాద్ ఆదేశాల మేరకు ఏపీ ఓ అప్పలరాజు ఆధ్వర్యంలో విచారణ నిర్వహించినట్లు సర్పంచ్ మాదల సత్యవతి తెలిపారు.. ఈ విచారణపై ఏపీఓ అప్పలరాజు ను మీడియా వివరణ కోరగా.....సర్పంచ్ విఆర్పీ పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించడం జరిగిందని, ముందుగా వి ఆర్ పీ జుర్రా సత్యన్నారాయణకు విచారణకు హాజరు కావాలని తెలిపినా అతను హాజరు కాలేదని, మరియు మండల కేంద్రం లో నిర్వహించే శిక్షణా తరగతులకు హాజరు కాలేదని తెలిపారు. గ్రామం లో విచారణ సమయంలో సర్పంచ్,గ్రామస్తులు, ఉపాధి కూలీలు ఇచ్చిన సమాచారాన్ని ఉన్నత అధికారులకు పంపుతున్నామని, ఈ సమాచారం ఆధారంగా వి ఆర్ పీ పై ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఉన్నత అధికారులు నిర్ణయిస్తారని,అప్పటివరకు వి ఆర్ పీ జే. సత్యన్నారాయణ స్థానం లో మరో వి ఆర్ పీ విధులు నిర్వహిస్తారని తెలిపారు.

## ఆలయ వార్షికోత్సవంలో డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య..



**నరసన్నపేట ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్:**

పోలాకి మండలం రాళ్లపాడు కలాని లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి 12వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయాన్ని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య,ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, మాజీ డైరెక్టర్ బబ్బోది ఈశ్వరరావు,సర్పంచ్ బోర సోమేశ్,రావాడ అప్పన్నరాజు, యూత్ సభ్యులు తోట భార్గవ్, బాన్న శ్యామలరావు, రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్లి లో ఘనంగా సీతారాముల తీర్థ మహోత్సవం.

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాడుగుల టిడిపి సీనియర్ నాయకులు పైల ప్రసాద్ రావు.**




**కె. కోటపాడు, ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్)**

అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలం ఆర్లి గ్రామంలో సీతరాములువారి తీర్థం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. మొక్కులు తీర్చుకున్నారు. ముఖ్య అతిథిగా మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైల ప్రసాద్ రావు హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పల్లెల్లో తీర్థాలు పూర్వ వైభవానికి గుర్తని, ఈనాటి యువతకు తీపి గుర్తులు అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ బోలెం సందీప్, బండారు అక్కన్న పాత్రుడు (బుల్లిదొర) ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈయన వెంట బండారు దొరబాబు, కామిరెడ్డి ఎరుకు నాయుడు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోయాం మోసం.

**.-కార్పొరేట్ కళాశాల మాయాజాలంలో.. .తల్లిదండ్రుల విలవిల..**

**నరసన్నపేట ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :**



ఇదేదో సినిమాలో విన్న డైలాగులా ఉంది కదా.. కాదు జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ ఫలితాలు వచ్చాక కార్పోరేట్ కాలేజీల్లో వారి పిల్లల్ని చేర్పించిన తల్లిదండ్రులు జపిస్తున్న మంత్రం. మీ పిల్లల్ని మా దగ్గర జాయిన్ చేయండి ఐఐటికి పంపండి అన్న నినాదంతో లక్షల సంఖ్యలో పిల్లల్ని జాయిన్ చేసుకున్న కాలేజీలు ఇప్పుడు మీ పిల్లల్లో ఆ సామర్థ్యం లేకపోతే మేమేం చేయగలమని చేతులెత్తేస్తున్నాయి. ఇంటర్ రెండేళ్లలో లక్షల్లో ఫీజు వసూలు చేసిన కార్పోరేట్ కాలేజీలు ఈ ఏడాది కనీస ప్రతిభ కనబరచిన దాఖలాలు లేవు. తమ పిల్లల ఫలితాలు గురించి ప్రశ్నించిన తల్లిదండ్రులకు ఏప్రిల్ సెషన్ ఇంకొకటి ఉందని ఆశ చూపిస్తున్నాయి. వాస్తవానికి ఏప్రిల్ సెషన్ లో విద్యార్థులు రాయబోయే పరీక్షల్లో పెద్దగా మార్కులు వ్యత్యాసం కనబడదు. అనేక మంది విద్యార్థులకు జనవరి సెషన్ లో కంటే ఏప్రిల్ సెషన్ లో మార్కులు తక్కువ వస్తుంటాయి. దీనికి కారణం లేకపోలేదు. ఒకసారి జనవరి సెషన్ లో ఫలితాలు వచ్చాక విద్యార్థి రిలాక్స్ అయిపోతాడు. ఇదే తన సామర్థ్యం అని తమ తల్లి దండ్రులకు తెలిసేలా చేసేసి ఉంటాడు కాబట్టి పెద్దగా శ్రద్ధ కనబరచడు. అప్పటికే ఆ తల్లిదండ్రులు సదరు విద్యార్థిని ఎక్కడ జాయిన్ చేయాలో రకరకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. అనేక ప్రయివేటు యూనివర్సిటీల గురించి వాకబు చేస్తారు. ఇది పిల్లలు గ్రహిస్తారు. ఇదే వారి అశ్రద్ధకు దారి తీస్తుంది. గతంలో మనం అనేక సందర్భాల్లో చెప్పినట్టు పదో తరగతి వరకు స్టేట్ సిలబస్ చదివిన విద్యార్థి జాతీయ స్థాయి పరీక్షలైన మెయిన్స్ ,అడ్వాన్స్, నీట్ తరహా పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడం కష్టం. ఇంటర్ రెండేళ్లలో స్టేట్ బోర్డు పరీక్షలకు సన్నద్ధం అవుతూ ఎన్ సిఆర్ టీ ప్రిపేర్ అవ్వడం అంత సులభతరం కాదు. ఇది చాలా కొద్ది మందికే సాధ్యపడుతుంది. ఇది కాలేజీ వాళ్ళు చెప్పరు, దీన్ని అర్థం చేసుకోగల స్థితిలో తల్లిదండ్రులు ఉండరు. వీధిలో ఎవరికో వచ్చిందని , పేపర్లలో ఒకరిద్దరు ఫోటోలు చూసి తమ పిల్లలు ఆ స్థాయిలో ఉండాలని కోరుకుంటారు. దాంట్లో తప్పు కూడా లేదు. కానీ పిల్లల మేధస్సు అర్థం చేసుకోకుండా లక్ష్యాలు నిర్దేశించడం సరి కాదు. సరిగ్గా ఇక్కడే కార్పొరేట్ కాలేజీల వారు తల్లిదండ్రుల బలహీనత గ్రహించి లాంగ్ టర్మ్ కు ఉసిగొల్పుతారు. లాంగ్ టర్మ్ లో సక్సెస్ రేట్ పది లేదా 20 శాతానికి మించదు. ఇది తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలి. ఈ ఏడాది సుమారు 12 లక్షల ఏభై వేల మంది విద్యార్థులు మెయిన్స్ పరీక్షలు రాశారు. ఇక సీట్ల విషయానికి వస్తే దేశ వ్యాప్తంగా ఉన్న ఐఐటిలలో 17, 740, ఎన్ఐటి లలో 24, 229, ఐఐఐటీ లలో సుమారు 8500 సీట్లు ఉన్నాయి. అంటే అన్ని కలుపుకుని 50 వేల సీట్లు. వీటిలో మన పిల్లలకు సీట్లు రావాలి. ఇలాంటి ఆట మనం వారితో ఆడిస్తున్నాం. ఐఐటి , ఎన్ఐటిలలో సీటు వచ్చినంత మాత్రాన పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని అర్థం కాదు. వాటిల్లో గత కొద్ది కాలంగా ఉద్యోగావకాశాలు శాతం గణనీయంగా తగ్గుతుండడం చూస్తున్నాం. ఈ సమయంలో తల్లిదండ్రులు పిల్లలకు ధైర్యం చెప్పాలి , వారిని అర్థం చేసుకునేలా మాట్లాడాలి . సాధారణంగా కార్పోరేట్ కాలేజీలలో మెయిన్స్ , అడ్వాన్స్ , నీట్ పరీక్షలు మినహా మరో పరీక్షకు పిల్లల్ని సిద్ధం చేయరు. వీటికి ప్రత్యామ్నాయంగా అనేక పరీక్షలు ఉన్నాయని మనమే తెలియజేయాలి. వీలైతే సంబంధిత నిపుణులు తో మాట్లాడండి. మీ పిల్లల అలవాట్లు , చదువు పై వారి కున్న శ్రద్ధ , లక్ష్యాలు వారికి తెలియజేయండి. మీకు అనేక వర్సిటీల వివరాలు వారే తెలియజేస్తారు.

## శృంగవరంలో పేరంటాలు తీర్థ మహోత్సవాలు.

**కే కోటపాడు, ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్)**

అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలం శృంగవరంలో గ్రామంలో శుక్రవారం శ్రీసింగంపల్లి రాజులమ్మ బాల పేరంటాలు, విజయ పేరంటాలు తీర్థ కార్యక్రమం



వైభవంగా నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాలు సర్పంచ్ సింగంపల్లి శ్రీనివాసరావు. ఎస్. రాములు ఆధ్వర్యంలో జరిపారు. సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమాలు జరిగాయి. గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గంగా విశ్వేశ్వర ఆలయ పునప్రతిష్ట







**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్):** మండలంలోని తాళ్ల బురిడీ గ్రామంలో వెలుస్తున్నటువంటి అతి పురాతన స్వయంభు అయినటువంటి శ్రీ గంగ విశ్వేశ్వర ఆలయ పునప్రతిష్ట కార్యక్రమం మూడు రోజులపాటు జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు తొలిరోజు వినాయక పూజ, కలసిరాధన ,మండప పూజా స్థాపన, గ్రామ ప్రదక్షణ వంటివి వేద పండితుల మధ్య జరుగుతాయని రెండో రోజు వేద పారాయణంతో పాటు ఆహ్వానము హరిచంద్ర నాటకం ఉంటుందని అన్నారు .చివరి రోజు విగ్రహ ప్రతిష్ట అన్న సందర్భంగా చిలకలపల్లి అయ్యప్ప గురు స్వామి ఆధ్వర్యంలో ఋగ్వేదలు పాల్గొని నిర్వహిస్తారు అన్నారు పెద్ద సంస్థలో భక్తులు పాల్గొని స్వామివారి పూజలు భాగస్వాములు కావాలని కోరారు.

## ఓ ఎస్ జి ఫౌండేషన్ ద్వారా 30 వేల ఆర్థిక సహాయం





**అనంతపురం ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్**

ఓ యస్ జి ఫౌండేషన్ బ్లాక్ డే సందర్భంగా విరజావణులకు అంకితమిస్తూ వేరు వేరు ప్రాంతంలో ఉన్న ఇద్దరికి వైద్యం మరియు విద్య నిమిత్తం 30000 వేల రూపాయిలు ఆర్థిక సాయం అందించారు వివరాల్లోకి వెళ్తే అయినాడ బోత్సపేట గ్రామానికి చెందిన జగదీష్ అనే భవన నిర్మాణ కార్మికుడు పెయింటింగ్ పని చేస్తుండగా కరెంట్ షాక్ గురై తన కాలు తీసివేయడంతో వైద్యం నిమిత్తం ఫౌండేషన్ ఆశ్రయించగా సోషల్ మీడియా ద్వారా దాతలు అందరికీ విషయాన్ని తెలియజేసి 20వేల రూపాయలను రాకేష్ అనే బ్లాండ్ విద్యార్థి ఆంధ్ర యూనివర్సిటీలో పీజీ సెకండియర్ చదువుతున్నారని కాలేజీ ఫీజు కట్టడానికి స్తోమత లేకపోవడంతో సంస్థను సంప్రదించడంతో సమస్త వారు రాకేష్ కి 10000 రూపాయలను ఈరోజు అందజేశారు ఈ సందర్భంగా సమస్త వ్యవస్థాపకులు శివ దళాయి మాట్లాడుతూ మా ఫౌండేషన్ను నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు చూసి స్పందించి తమకు తోచిన సాయిని అందించిన ప్రతి ఒక్కరికి ఈ ఇరవై ద్వారా మా సంస్థ తరఫున కూడా ఇచ్చిన ప్రతి ఒక్కరికి పాదాభివందనం చేస్తున్నామని మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నమస్కారంలు తెలుపుతూ ఓ జి ఎస్ ఫౌండేషన్ ఈ కార్య క్రమంలో మారుపిళ్ళ సాయి జ్ఞానేశ్వర్ రామిరెడ్డి శ్రీకాంత్ చందుపాల్గొన్నారు

## అవంతి కళాశాలలో మెగా రక్తదాన శిబిరం





**తగరపువలస, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :**

స్థానిక అవంతి ఇంజినీరింగ్ ( స్వయంప్రతిపత్తి ) కళాశాలలో విశాఖపట్నంలోని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ బ్లడ్ బ్యాంక్ వారు సహకారంతో మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించినారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది సామాజిక బాధ్యత మరియు సమాజ సంక్షేమం పట్ల వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 150 మంది విద్యార్థులు, సిబ్బంది రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే ఉదాత్తమైన ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ఇలాంటి మానవతా కార్యక్రమాలలో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు కళాశాల యాజమాన్యం చేస్తున్న కృషిని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ విశాఖపట్నం బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి దోహదపడేలా విద్యార్థులను ప్రేరేపిస్తాయి. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ ద్వారా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి మురళి కృష్ణ, డైరెక్టర్ డాక్టర్ ఏ .చంద్రశేఖర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. రామకృష్ణ మరియు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## మెడికల్ కోడింగ్ పై వర్క్ షాప్

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో మెడికల్ కోడింగ్ పై వర్క్ షాప్ నిర్వహించారు. శుక్రవారం యశ్రీ మెడికల్ కోడింగ్ మేనేజింగ్ డైరెక్టర్ నవీన్, ఫిజియోదెరపిస్ట్ డాక్టర్ లావణ్య కోడింగ్ లో అవకాశాల గురించి వివరించారు. ఇతర రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ఉన్నప్పటికీ మెడికల్ కోడింగ్ పై దీనిపై ఉండదన్నారు. సైన్స్ విద్యార్థులేగాకుండా ఆర్ట్స్ విద్యార్థులు కూడా ఈ రంగంలో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ డాక్టర్ విజయ్ బాబులతోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్లాక్ డే సందర్భంగా నిరుపేదలకు అన్నదానం



**గోల్కొండ మండలం ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్**

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం లోఏ ఎల్ పురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై తారక రామారావు పుల్వామా దాడిలో మరణించిన భారత జవాన్ల ఆత్మ శాంతించాలని. మరణించిన సైనికుల కుటుంబాలు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని. ఫుడ్ ఫర్ పూర్ పీపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు. వికలాంగులకు. స్థానిక ఏ ఎల్ పురం పోలీస్ స్టేషన్ఎస్సై వై తారకేశ్వరరావు చేతుల మీదుగా ఆహార పొట్లలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై తారకేశ్వర రావు మాట్లాడుతూ పుల్వామా ఘటనలో మరణించిన సైనికులకు ఆత్మ శాంతి చేకూరాలని ఫుడ్ ఫర్ పూర్ పీపుల్ ట్రస్ట్. యువత చేస్తున్న కార్యక్రమానికి. మీ యొక్క దేశభక్తికి పోలీస్ గా సెల్యూట్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని. యువత ఇలాంటి మార్గదర్శకాలు ఎంచుకొని. పురోభివృద్ధి సాధించాలని. చెడు వ్యక్తులకు దూరంగా ఉండి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో చేయాలని ఆయన కోరారు ఇంత చక్కటి కార్యక్రమం నా చేతుల మీదుగా చేయించినందుకు. నేను మీతో భాగస్వామిని అవుతారని వారికి కొంత నగదును అందించారు. ఇలాంటి కార్యక్రమాలకు నా వంతు ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని. సామాజిక సేవా కార్యక్రమాలు ఎప్పుడు చేసిన నా వంతు సహాయం అందిస్తానని వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో ఫుడ్ ఫర్ పూర్ పీపుల్ ట్రస్టుభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రొయ్యల హేచరీల తనిఖీలు





**భీమునిపట్నం, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :**

విశాఖపట్నం జిల్లా లోని రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాల లైసెన్స్ రెన్యువల్ నిమిత్తం డా.పి శంకరరావు, డైరెక్టర్, కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ(సి ఎ ఎ), చెన్నై మరియు పి లక్ష్మణరావు, జాయింట్ డైరెక్టర్, మత్స్య శాఖ/కన్వీనర్, జిల్లా స్థాయి కమిటీ (డి.ఎల్. సి.) శుక్రవారం భీమిలి మండలంలోని మంగమారిపేట మరియు తిమ్మాపురం సమీపంలోని పలు హేచరీలను తనిఖీ చేయడం జరిగింది. ఈ క్రమంలో ఆక్వా కల్చర్ మరియు ఆక్వా సంబంధ యూనిట్లలో నిషేధిత యాంటీబయోటిక్స్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిన దృష్ట్యా, జీవో నెం.02 ప్రకారం టాస్క్ ఫోర్స్ కమిటీ కూడా ఈ కేంద్రాలను పరిశీలించింది. రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలలో వాడే మేతలు, ప్రోబయోటిక్స్ మరియు ఇతర ఉత్పత్తులు అన్నియు సి.ఎ.ఎ. ద్వారా ధృవీకరింపబడినవి మాత్రమే ఉపయోగించాలని సిఏఏ డైరెక్టర్ పి శంకర్ రావు సూచించారు. తదుపరి పరీక్షల నిమిత్తం ఎంపెడ వారు నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసాద్ నాయక్- డి.డి. ఎం పెడ , వి అభిప్రియ-డ్రగ్ ఇన్స్పెక్టర్, డి లావణ్య- మత్స్య శాఖ అభివృద్ధి అధికారి, హెచరీస్ అసోసియేషన్ ప్రతినిధులు పి.ఎన్.వి. ప్రసాద్ మరియు డాక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య..



**నరసన్నపేట ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్:**

పోలాకి మండలం రాళ్లపాడు కలాని లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి 12వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయాన్ని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య,ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, మాజీ డైరెక్టర్ బబ్బోది ఈశ్వరరావు,సర్పంచ్ బోర సోమేశ్,రావాడ అప్పన్నరాజు, యూత్ సభ్యులు తోట భార్గవ్, బాన్న శ్యామలరావు, రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా దాడి అమానుషం

### - డైట్ సీనియర్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు





**తగరపువలస, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :**

స్థానిక ఒకటవ వార్డు, జి. వి.యం.సి. ప్రాథమిక పాఠశాల బంగ్లమెట్ట ను భీమునిపట్నం డైట్ సీనియర్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు సందర్శించారు. ఈ సందర్భంగా పుల్వామా దాడి పై విద్యార్థులకు వివరిస్తూ 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురా (అవంతిపురా సమీపంలో) కారుతో ఆత్మాహుతి బాంబు దాడి జరిగిందని ఈ దాడి కారణంగా 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) సైనికులు మరణించారని దేశం కోసం ప్రాణాలు అర్పించి అమరులైనారని వారందరి ఆత్మ ప్రశాంతంగా ఉండాలని ఉపాధ్యాయులు, విద్యార్థులతో సంతాపం వెలబుచ్చారు. తదుపరి చాత్రోపాధ్యాయుల బోధనను పరిశీలించారు. తదనంతరం ఉపాధ్యాయుల డైరీలు, టీచింగ్ నోట్స్, పాఠ్య ప్రణాళికలు , బోధనాభ్యసన సామాగ్రి పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఉపాధ్యాయులు, ఛాత్రోఫాధ్యాయులతో మాట్లాడుతూ ఉద్యోగం పట్ల అంకితభావంతో ఉండాలని సూచించారు. మారుతున్న కాలానుగుణంగా విద్యా ప్రణాళికల ఆధారంగా బోధించాలని సూచించారు. మాతృభాషకు ప్రాధాన్యమిస్తూ ఆంగ్లంలో సంభాషించేలా ప్రోత్సహించాలని తెలిపారు. అడిగిన వెంటనే చక్కని సమాధానం తెలిపిన సిహెచ్.వెంకటరమణను బహుమతితో అభినందించారు. పాఠశాల విద్యార్థులే పాఠశాల అభివృద్ధికి మూల స్తంభాలని చక్కని బోధనతో భవిష్యత్తులో ఆశాకిరణాలుగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, ఈగల సంజీవి, ఛాత్రోపాధ్యాయులు హర ప్రియ, శృతి, గౌతమి, ఆయీషా తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయలేక వైఎస్ ఆర్ సి పి నేతలపై తప్పుడు కేసులు

### - వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు రామ



**భద్రపురంమెజర్ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్**

ఎన్నికలు ఇచ్చిన హామీలు అమలు చేయలేక కూటమి ప్రభుత్వం నాయకులు వైయస్ఆర్సీపీ నేతలపై తప్పుడు కేసులుకు తెగబడుతుందని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు మండల పరిధిలో కొట్టక్కి జడ్పిటిసి అప్పికొండ సరస్వతిమ్మ సర్పంచ్ అప్పికొండ అనురాధ ఇంట్లో జరుగుతున్న వివాహ వేడుకల్లో శుక్రవారం ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతోమాట్లాడుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ప్రజల యొక్క దృష్టి మళ్లించడానికి ఉద్దేశపూర్వకంగానే వైఎస్ఆర్సిపి నేతలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు అన్ని రంగాల్లో ప్రజలను మోసం చేయడం ఘనత చంద్రమోహన్ రెడ్డి దక్కుతుందని ఆయన అన్నారు విద్యార్థులు తల్లివందనం వసత దీవెన విదేశా విద్యా దీవన రైతులకు అన్నదాత సుఖీభవ మహిళలకు ఏడాదికి 20 వేల రూపాయలు ప్రతి సంవత్సరం జాబ్ కాల్ క్యాలెండర్ విడుదల చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అలాగే నిరుద్యోగ భృతి అందిస్తామని నిరుద్యోగం మోసం చేశారని మండిపడ్డారు సంక్రాంతి పండగ తర్వాత నుంచి దాన్ని కొనుగోలు లేవని ఇప్పటికే రైతులు విక్రయించిన ధాన్యకు బిల్లు పడక రైతులు చేసిన పనులకు బిల్లులు పడక కాంట్రాక్టులు గోగ్గులు పెడుతున్నారని అధికరణలో కివచ్చిన 8 నెలల తరువాత ఈ ఏడాది ఇవ్వలేమని చేతులు చేసిన ఘనత చంద్ర బాబు నాయుడుకికు తగ్గుతుందని ఆయన విమర్శించారు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని హార్దిక భారం ఉన్న ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు ఈ కార్యక్రమం లో ఎంపీపీచోక్కాపు లక

## పరీక్షల భయాన్ని విడనాడాలి: ఎంఈఓ 2, దాలినాయుడు.



**నరసన్నపేట ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :**

బొరిగివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాసాన్ని అందించిన ఎంఈఓ 2 దాలినాయుడు. విద్యార్థులు పరీక్షల భయాన్ని విడనాడాలని, నేను రాయగలను అనే దృఢ సంకల్పంతో పరీక్షలకు సిద్ధం కావాలని, అనవసరపు చెడు తిరుగులకు, చరవాణికీ దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన ఆహారం, నిద్ర విద్యార్థికి అవసరమని, ఉపాధ్యాయులు ఇంతవరకు అందించిన బోధనను ఉపయోగించుకుని, మంచి మార్కులు సాధించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల పరిసరాలను ప్రతి విద్యార్థి పరిరక్షించుకోవాలని, పాఠశాల మీ అందరిదీ అనే విషయాన్ని గుర్తించాలని, పాఠశాల ఆస్తులను పరిరక్షిస్తూ అనవసరపు చర్యలకు దూరంగా ఉండాలని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కాంక్షించి ఉత్తమ విద్యార్థులుగా గుర్తింపు పొందాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేతనదారులకు 300 రూపాయలు

# వచ్చేటట్లు పని కల్పించాలి

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ




**బాడంగి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్నటువంటి వేతనదారులకు ఉపాధి హామీ సిబ్బంది ముందస్తుగా కొలతలు కొలిచి రోజుకు 300 రూపాయలు వేతనం వచ్చేటట్లు పని కల్పించాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శుక్రవారం ఆయన మండలంలోని గొల్లాది గ్రామ పంచాయితీ పరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో స్వయంగా చెరువు వద్దకు వెళ్లి పరిశీలన చేశారు దీనిలో 133 మంది వేతనదారులు పనిచేస్తున్నట్లు ఆయన తెలుసుకున్నారు ఛానల్ వర్క్ లో 18 మంది హాజరవడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన వేతన దారులురులతో మాట్లాడుతూ పనిలో ఎక్కడ రాజీ పడకుండా ఎలాంటి తప్పులు చేయకుండా ఇచ్చిన కొలతలు ప్రకారంగా పని పూర్తి చేసి గరిష్టంగా 300 రూపాయలు వచ్చే విధంగా పనిచేయాలని ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఆయన మేట్స్ కు ఏ రకంగా వేతనదారులు తోపనిచేస్తే పూర్తి వేతనం లభ్యమవుతుందో వేతన దారులకు శ్రమకు తగ్గ వేతనం లభిస్తుందో ఆయన సూచనలు ఇచ్చారు కాబట్టి వేతన్దారులు అందరు కూడా దీని గుర్తించి మండలంలో ప్రతి చోట కూడా ఇచ్చిన కొలతల ప్రకారంగానే పనిచేయాలని దాన్ని అనుసరించి వేతనాలు పొందాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అయోడిన్ వాడకం మరియు మంచి ఆహారపు అలవాట్లు మీద

# అంగన్వాడి టీచర్లుకు శిక్షణా

**బాడంగి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**

స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో శుక్రవారం ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఢిల్లీ వారిచే అయోడిన్ లోపం వలన ఎటువంటి అనారోగ్యాలు వస్తాయనే దానిపై రెండు రోజులు శిక్షణా కార్యక్రమం లో బాగంగా మొదటి రోజు బాడంగి ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని అయోడిన్ వాడకంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు ఐ జి డి జిల్లా కోఆర్డినేటర్ యజ్జల అశోక్ మాట్లాడుతూ విజయనగరం జిల్లా లో నాలుగు




మండలాల నందు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఐటీసీ వారి ఆర్థిక సహాయంతో ఐ జి డి చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. విజయనగరం గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ కి చెందిన డాక్టర్ ఎం . చైతన్య , ఎంబీబీఎస్ గారు అయోడిన్ లోపం వల్ల ఎటువంటి అనారోగ్యాలు వస్తాయని అయోడిన్ ఏ స్థాయిలో తీసుకోవాలి, అయోడిన్ లోపించడం వల్ల పిల్లలు గర్భిణీలు స్త్రీలు బాలింతలు ఎటువంటి అనారోగ్యానికి గురవుతారు అన్న విషయాలను వివరించారు. అయోడిన్ లోపం వల్ల థైరాయిడ్, క్రిటినిజం ,ఎదుగుదల లోపం బలహీనత రక్తహీనత అనేది ఏర్పడుతున్నాయి అన్నారు. దాని నిర్మూలించుటకు అయోడిన్ సాల్ట్ ను మాత్రమే వాడాలని. ఆకుకూరలు, పప్పు దినుసులు,పాలు, గుడ్లు,డ్రై ఫ్రూట్స్, బీన్స్,క్యారెట్,బెల్లం,చిక్కిళ్ళు, నిత్యం తగు మోతాదులో తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహారాన్ని అందిస్తుంది అని చెప్పారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఓ ఆర్ డబ్ల్యు సిబ్బంది , బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కె రాజ్యలక్ష్మి , రామభద్రపురం, తెర్లాం, బాడంగి మండలాలు ఐసీడీఎస్ సూపర్వైజర్స్ , అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి

**బాడంగి, పేపరు 14, మేజర్ న్యూస్:**

మండలంలోని పింద్రంగివలస గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు మరియు తోటి ఉపాధ్యాయుడు ఈశ్వర రావు లు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఒక నిరుపేద కుటుంబంలో 1921 వ సంవత్సరంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి దామోదరం జన్మించారని పుట్టిన మూడు రోజులకే తన తండ్రిని కోల్పోయారు. బాల్యంలో ఎన్ని కష్టాలు అనుభవించిన అంచెలంచెలుగా అ కుంటిత దీక్షతో ఎదిగి ముఖ్యమంత్రి స్థానాన్ని అధిరోహించారని ముఖ్యమంత్రిగా పని చేసినప్పటికీ నిరాడంబర జీవితాన్నే గడిపారు. అవినీతి చేయకుండా నిజాయితీగా జీవితాన్ని గడిపి మనందరికీ ఆదర్శమైన వ్యక్తిగా తన జీవితాన్ని గడిపారని. పేదరికంలో, వృద్ధాప్యంలో ఉన్న తన తల్లి కష్టాలను చూసి హామీ ఇచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా వృద్ధాప్య పింఛను ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే అని ముఖ్యమంత్రిగా పని చేస్తూ అసెంబ్లీ సమావేశాలకు రిక్షా పైనే వెళ్లేవారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు అనీ విద్యార్థులు అందరూ ఇలాంటి గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా




తీసుకొని భవిష్యత్తు కొరకు అడుగులు వేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడా పరికరాల వితరణ

**పూసపాటిరేగ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**

యువత క్రీడల్లో కూడా స్ఫూర్తి సాధించాలన్న ఉద్దేశంతో జనసేన యువ నాయకుడు మహంతి శివ క్రీడా పరికరాలను అందిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. పూసపాటిరేగ పంచాయతీ శివారు గ్రామానికి చెందిన గొల్లపేటకు చెందిన యువకులు క్రీడల్లో ప్రవీణ్యం సాధించేందుకు ఆసక్తి ఉన్నప్పటికీ క్రీడా పరికరాల కొనుగోలుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన యువకులు జనసేన నాయకుడు మహంతి శివ దృష్టికి తీసుకువెళ్లడంతో వారికి ఆసక్తి ఉన్న క్రీడలను దృష్టిలో ఉంచుకొని క్రికెట్ కి సంబంధించిన క్రీడా పరికరాలను కొనుగోలు చేసి యువతకు వితరణగా శుక్రవారం అందించారు. యువత అభిలాష మేరకు క్రికెట్ కిట్లను అందించడం జరిగిందని యువతకు మరిన్ని సేవా కార్యక్రమాలను అందించేందుకు తను వంతు కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా జనసేన నాయకుడు మహంతి శివ స్పష్టం చేశారు.



## ఎల్ కోట టీడీపీ కార్యాలయములో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**



ఎల్ కోట మండల కేంద్రం లోని టీడీపీ పార్టీ కార్యాలయములో శృంగవరపుకోట నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి శని వారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విలేకర్లకు తెలిపారు ప్రజలు తమకు సమస్యలు నేరుగా ఎమ్మెల్యే తో చెప్పుకునేందుకు వీలుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉదయము 10 గంటల నుంచి అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు.

## పెంట తిరుపతిరావు వ్యవసాయ క్షేత్ర పరిశీలించిన తమ్మిరెడ్డి శివశంకర్



**మక్కువ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :-**

సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ జనసేన నాయకులు పెంట తిరుపతిరావు వ్యవసాయ క్షేత్రాన్ని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ డిసి చైర్మన్ శుక్రవారం నాడు సందర్శించారు. ఈ మేరకు రాష్ట్ర జనసేన నాయకులు , ఎం ఎస్ ఎం ఈ డి సి చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర్ శుక్రవారం నాడు సాలూరు నియోజకవర్గం జనసేన నాయకులు పెంట తిరుపతిరావు, తమ స్వగ్రామైన ఏ వెంకంపేటలి గల వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి, ఈ సందర్భంగా జనసేన నాయకులు పెంట తిరుపతిరావు పండిస్తున్న పంటల వివరాలు



అడిగి తెలుసుకొని ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజపతినరం పి ఓ సి, మర్రాపు సురేష్ ,పార్వతీపురం పిఓసి ఆదాడ మోహన్ రావు , ఎం వెంకంపేట ఎంపీటీసీ దొడ్డి సాయిబాబు, మక్కువ మండలం నాయకులు గులిపల్లి అప్పలనాయుడు , మేళాపు శ్రీనివాసు ,పార్వతీపురం టౌన్ నుంచి జయకృష్ణ , సురేష్ తదితరులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మారిడిమాంబకి తొలి పూజ చేసిన

# మాజీ జడ్పీటీసీ దంపతులు

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**

మండలములోని రంగరాయపురం లో వెలసిన శ్రీ మరిడిమాంబ అమ్మవారి తీర్థము శని ఆదివారాలలో జరగనుండగా అమ్మవారి ఆలయ అలంకరణ ఇప్పటీకె పూర్తి అయ్యింది ఈ సందర్భంగా గ్రామ పెద్ద ఆలయ ధర్మకర్త టీడీపీ పార్టీ మాజీ జడ్పీటీసీ అయినా కరెడ్ల ఈశ్వరరావు దంపతులు కుటుంబసభ్యులు అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామస్థుల సహకారం తో తీర్థాన్ని ఎన్నో ఏళ్లుగా వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ ఏడాది కూడా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు గుర్రపు పందెం ఎడ్ల పందెంలు తో పాటు శనివారం డాన్స్ ప్రోగ్రాం ఆదివారం మావూరి ప్రేమ కద అను సాంఘీక నాటకం గ్రామ యువత ప్రదర్శిస్తున్నారు అని పేర్కొన్నారు చుట్టు ప్రక్కల ఊర్లకి ఇదే



పెద్ద తీర్థం అని అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేశామన్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ కరెడ్ల రామ లక్ష్మి అప్పన్నదొర దంపతులు వారి వంశీయులు పాల్గొన్నారు.

# పలు పనులు పై సందర్శించిన ఎంపీడీవో



**సారవకోట, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**

సారవకోట మండలంలో చిన్న గుజ్జువాడా కొమ్ము సరియపల్లి వాంద్రాయి గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న వేతనదారుల వద్దకు వెళ్లి పనులు పరిశీలించి 300 రూపాయలు గిట్టుబాటురోజుకు వేతనం పొందే విధంగా వేదనదారులు సమయం ప్రకారం పనులు చేసుకోవాలని ఒకరు బదులు ఒకరు పనికి రాకూడదని మస్టర్లు పని ప్రదేశంలో అప్లోడ్ చేసుకోవాలని విషయాలపై అవగాహన కల్పించారు సచివాలయాల్లో సందర్శించి బాధిత ప్రజలు సంక్షేమ పథకాలు పై ఇచ్చిన దరఖాస్తులను తక్షణమే అప్లోడ్ చేసి సమాచారం మండల స్థాయి అధికారులకు తెలియజేయాలని సిబ్బందికి తెలియజేసి రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సర్పంచులు సచివాలయ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# జిడిఎస్ ఉద్యోగులను 8వ వేతన సంఘంలో కలపాలి

**ఆమదాలవలస, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్**

జిడిఎస్ ఉద్యోగులను ఎనిమిదవ వేతన సంఘం లో కలపాలని పోస్టల్ జేఏసీ పిలుపుమేరకు శుక్ర వారం ఆమదాలవలస పోస్టల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. అలాగే పోస్టల్ యాక్ట్ 2023 విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఓ పి ఎస్ అందించాలని కోరుతూ నినాదాలు చేశారు. పోస్టర్ యాక్టర్ 2023లో పొందుపరిచిన అంశాలను తక్షణమే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్ ఎఫ్ పి ఈ ఏ



శ్రీరామ్మూర్తి, ఏ ఐ జి డి ఎస్ యు నాయుడు, ఎస్పీఎం జి శ్రీనివాస్, ఆర్ ఎం ఎస్ సిహెచ్ అచ్యుతరావు, పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులు, ఆర్ఎం ఎస్ ఉద్యోగులు నిరసన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొత్తమ్మతల్లిని దర్శించుకున్న నరసన్నపేట జూనియర్ సవిల్ జడ్జి

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**



స్థానిక శ్రీ కొత్తమ్మతల్లిని నరసన్నపేట జూనియర్ కోర్టుకు చెందిన జూనియర్ సివిల్ జడ్జి హరిప్రియ గురువారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి కమ్మకట్టు రాజేష్ న్యాయమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాధం, పోటోను అందచేసి ఆలయ విశిష్టితను అమెకు వివరించారు.

# సబ్ కలెక్టర్ పబ్లిక్ గ్రీవెన్స్ పై రివ్యూ



**సారవకోట, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**

సారవకోట మండల సమావేశ భవనంలో టెక్కలి సబ్ కలెక్టర్ కృష్ణమూర్తి పిజిఆర్ఎస్ పబ్లిక్ గ్రీవెన్స్ రెవెన్యూ సదస్సులు నిర్వహించిన ల్యాండ్ రీ సర్వే లో వచ్చిన వినతులు పై శుక్రవారం రివ్యూ నిర్వహించారు ఈ ప్రక్రియ పరిష్కరించి త్వరగా పూర్తి చేయించి నివేదిక అందించాలని తహసిల్దార్ కే విజయలక్ష్మి కి ఆదేశించారు మిగతా రెవిన్యూ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రామకృష్ణ వీఆర్వోలు గ్రామ సర్వేయర్ లు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు భాగస్వామ్యంతోనే రైతు సంఘాలు బలోపేతం అవుతాయి

## నాబార్డ్ అధికారి నాగార్జున

**లకవరపుకోట, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**

రైతులందరూ భాగస్వామ్యం అయినప్పుడే రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతం అవుతాయి అని నాబార్డ్ జిల్లా అభివృద్ధిఅధికారి శ్రీ. టి. నాగార్జున అన్నారు శుక్రవారం చదులూరులో జరిగిన ఎల్ కోట జై కిసాన్ ఎఫ్ఈఓ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరు అయినా నాగార్జున మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కొరకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేస్తున్నాయి అని జై కిసాన్ ఎఫ్ఈఓ సభ్యులు సమిష్టి కృషితో రాష్ట్రంలో ఏకైక నువ్వుల ప్రాసెసింగ్ యూనిట్ను స్ఫూర్తి క్లస్టర్ సాధించుకున్నారు అని సంగం సభ్యులకు అభినందనలు తెలిపారు కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా వ్యవసాయ పరిశోధన స్థానం డైరెక్టర్ డాక్టర్ పాత్రో మా ట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో రైతు ఉత్పత్తిదారులు ఉన్నప్పటికీ సభల సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన ఎఫ్ పి ఓ లు చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ మరియు నువ్వులు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకున్నాయ అని హర్షం వ్యక్తం చేశారు ఎఫ్ పి ఓ ద్వారా రైతులకు విత్తనాలు వేప పిండి తదితర ఉపకరణాలను ఇవ్వగలుగుతున్నాము అని తెలిపారు ప్రకృతి వ్యవసాయం జిల్లా అధికారి ఆనంద్ రావు గ మాట్లాడుతూ రైతులందరూ భూమిని కాపాడటానికి ప్రకృతి వ్యవసాయం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానిక సభల వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షను వహించారు. ఈ కార్యక్రమం వ్యవసాయ పరిశోధన కేంద్రం



శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రవీణ డాక్టర్ త్రివేణి సబల కార్యదర్శి సరస్వతి 150 మంది రైతు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎల్ కోట జై కిసాన్ ఎఫ్ పి ఓ చిన్నమ్మలు పాల్గొన్నారు.

# కొత్త కియా ఈవీ ఆవిష్కరించిన కియా ఇండియా

**విశాఖపట్నం మేజర్ న్యూస్ :**
ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా ఇండియా, భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో కొత్త ఈ వీ 6ని ఆవిష్కరించింది. బ్రాండ్ యొక్క ఎలక్ట్రిక్ ప్రయాణంలో మరో మైలురాయిని సూచిస్తూ కొత్త కియా ఈవి 6 కోసం బుకింగ్‌లు ఈరోజు ప్రారంభమవుతాయని కియా ఇండియా ప్రకటించింది.కొత్త కియా ఈ వీ 6 భద్రత కోసం ప్రమాణాన్ని సెట్ చేస్తూనే ఉంది, ఇది 27 అధునాతన భద్రత మరియు డ్రైవర్ సహాయ లక్షణాలను కలిగి ఉన్న మా అ డాస్ 2.0 ప్యాకేజీతో అమర్చబడింది. మునుపటి ఈ వీ 6 తో పోలిస్తే మేము ఐదు అదనపు 2.0 లక్షణాలను జోడించాము – ఫ్రంట్ కొలిషన్స్ అవాయిడెన్స్ అసిస్ట్ సిటీపెడెస్ట్రియన్సైక్లిస్టంక్షన్ టర్నింగ్, ఫార్వర్డ్ కొలిషన్ అవాయిడెన్స్ ఇతర అధునాతన ఫీచర్లతో కియా ఎలక్ట్రిక్ వెహికల్ ను అందుబాటులో తీసుకువచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

# మెగా వైద్య శిబిరం



**పాలకొండ, మేజర్ న్యూస్**
పట్టణం లో శ్రీ సత్య సాయి విద్యా సంస్థ ప్రాంగణంలో శుక్రవారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ మెగా రక్తదాన శిబిరాన్ని పాలకొండ ఏరియా హాస్పిటల్ చిన్నపిల్లల డాక్టర్ రవీంద్ర కుమార్, హాస్పిటల్ ఆర్వో డాక్టర్ చిరంజీవి ప్రారంభించారు. పల్సస్ సీఈవో, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గేదెల శీనుబాబు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంద న్నారు. దీనికి యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం జరుగుతుందని తెలిపారు. 48 మంది రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు.విద్యార్థుల్లో సామాజిక స్ఫూర్తిని కల్పించేందుకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు ప్రిన్సిపల్ ఏ. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి రక్తదాత ఒక ప్రాణదాత అని, రక్తం అనేది ప్రతి ఒక్కరికి అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ రక్తదాన కేంద్ర సిబ్బంది నాయుడు, సాయి, ఈ కళాశాల అకాడమిక్ అడ్వైజర్ బి లక్ష్మీనారాయణ, కస్పాండెంట్ డి వెంకటరమణ, ఏవో కైలాస్ రావు, సత్యం,రామకృష్ణ ,కేశవరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాఫ్ట్వేర్ ఉద్యోగి ప్రసాద్ హత్య కేసుపై ఛేదించిన ఎస్. ఐ. సాగర్ బాబు కు ఎస్.పి. ప్రశంసా పత్రం అందజేత

**తె ర్లాం ఫిబ్రవరి 14( మేజర్ న్యూస్)**



ఈ నెల 10 న జరిగిన సాఫ్ట్వేర్ ఉద్యోగి ప్రసాద్ హత్య కేసును రెండు రోజుల్లో ఛేదించిన బొబ్బిలి డీఎస్పీ భవ్య రెడ్డి సి. ఐ.నారాయణ రావు ఎస్ ఐ సాగర్ బాబు లకు శుక్రవారం జిల్లా ఎస్.పి నవీన్ జందాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. వీరితో పాటు పోలీస్ సిబ్బంది నాగరాజు పృథ్వి రాజ్ లకూ కూడా ప్రశంసా పత్రాలను అందజేశారు. హత్య జరిగిన నుంచి ఎన్నో రకాల కోణం నుంచి దర్యాప్తు చేపట్టి 48 గంటలలో నిందితులను పట్టుకోవడంలో వీరి చాక చక్యాన్ని ప్రదర్శించి దోషులను చట్టానికి అప్పగించే ప్రయత్నంలో వీరి కృషి అభినందనీయం అంటూ మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికార అన ధి కారులు ప్రశంసలు కురుపించడం ఆనందదాయకం.

# తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

**అరకులోయ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**
తూనికలు,కొలతలలో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గాజువాక తూనికలు, కొలతలశాఖ అసిస్టెంట్ కంట్రోలర్లు కె.రాధాకృష్ణ, ఎస్ఎంటి చిన్నమ్మలు,ఇన్స్పెక్టర్ ఎస్.ఉమా సుందరి హెచ్చరించారు.అరుకు వారపు సంతలోని కమిషన్ ఏజెంట్ల స్థావరాలపై,కిరాణా,పాన్ షాపులపై గాజువాక తూనికలు,కొలతలశాఖ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.తూనికలు,కొలతలశాఖ జాయింట్ కంట్రోలర్



జి.రాజేష్ కుమార్ పర్యవేక్షణలో తనిఖీలు చేపట్టిన అధికారులు కాటాల్లో వ్యత్యాసాలు చూపుతున్న వ్యాపారులు,శీలు లేని కాటాలను వినియోగిస్తున్న పదిమంది వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కంట్రోలర్లు,ఇన్స్పెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ వినియోగదారులను మోసం చేస్తూ వ్యాపారాలు సాగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.గిరిజన ప్రాంతంలో ఇటువంటి మోసాలు ఎక్కువగా జరుగుతాయన్న ఉద్దేశంతో తనిఖీలు నిర్వహించి అవకతవకలకు పాల్పడే వ్యాపారులపై కేసులు నమోదు చేస్తున్నట్టు వారు చెప్పారు.ఇకనుంచి తరచుగా తనిఖీలు చేపట్టి మోసాలు జరగకుండా, వినియోగదారులకు నష్టం లేకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రధానంగా వారపు సంతల్లో అత్యధిక శాతం తూకాల్లో,కొలతల్లో మోసాలు జరుగుతాయని భావించి ఏజెన్సీలోని వారపు సంతలపై దృష్టి సారించినట్టు అధికారులు కె. రాధాకృష్ణ, చిన్నమ్మలు, ఎస్.ఉమా సుందరి తెలిపారు.అనంతరం అరుకు వారపు సంతలో ధర్మకాటాతో తూనికలు,కొలతలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తూనికలు,కొలతలశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన తిలక్

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 14,మేజర్ న్యూస్ :**



మండలంలో నౌపడ పంచాయితీ సర్పంచ్ పిలక రవికుమార్ రెడ్డి సోదరుడు జయరాం రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని శుక్రవారం వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ జయరాం రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి. అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధానకార్యదర్శి కురమాణ బాలకృష్ణారావు, సర్పంచులు జడ్యాడ జయరాం,ఎంపీటీసీలు బచ్చల సుధాకర్, అంబోడి విష్ణు,వైస్ సర్పంచ్ ఓడరేవు రవి,పిలక రాజశేఖర్, నీలాపు లింగరాజు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తమ్మినేని మనమరాలు పుట్టినరోజుకు శుభాకాంక్షలు వెల్లువ

## - సందడిగా నిర్వహించిన పుట్టినరోజు వేడుకలు



**ఆమదాలవలస, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్**
రాష్ట్ర మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, వాణిశ్రీ దంపతుల మనమరాలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, మాధురి దంపతుల కుమార్తె తమ్మినేని చారుశీల ఒకటవ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం జరిపారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం నివాసంలో ఈ పుట్టినరోజు వేడుకలను ఆనందంగా నిర్వహించారు. కోటి కాంతుల చిరునవ్వులు, ఆయురారోగ్యాలు భగవంతుడునిండు నూరేళ్లు ప్రసాదించాలని తమ్మినేని చారుశీలకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు, అభిమానుల మధ్య తమ్మినేని మనమరాలు జన్మదిన వేడుకల కేకును కట్ చేసి సందడి వాతావరణం లో వేడుకలను నిర్వహించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థుల పురోగతికి అధ్యాపకులు తోడ్పడాలి

## పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె వెంకటలక్ష్మి



**పలాస,ఫిబ్రవరి 14,మేజర్ న్యూస్ :**
విద్యార్థుల పురోగతి కి అధ్యాపకులు తోడ్పడాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె వెంకటలక్ష్మి కోరారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.బికాం హానర్స్ నందు ఎస్.కావ్య,ఎస్.మక్బుల్ ఉండగా బిఏ హానర్స్ లో చామంతి,ఎమ్.పూజిత ప్రథమ,ద్వితీయ స్థానం లను,బిఎస్.సి హానర్స్ గణితం లో ఎస్.ప్రదీప్,కె. రాజేష్ ప్రథమ ద్వితీయ స్థానాలను మరియు బిఎస్.సి హానర్స్ జువాలజీ లో ఎన్.త్రివేణి,ఎ. మేఘన ప్రథమ ద్వితీయ స్థానాలను పొందారు.వీరిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి అభినందిస్తూ వీరి పురోగతికి తోడ్పడిన కళాశాల అధ్యాపకులకు శుభాభినందనలు తెలిపారు.

# స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

**మునగపాక ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్**
జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు పూర్ణిమ దేవి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా మునగపాక మండలం గొల్లల పాలెం గ్రామపంచాయతీ సందర్శించడం జరిగింది ఈ సందర్శన లో భాగంగా గొల్లలపాలెం గ్రామపంచాయతీలో సోఫిట్స్ పనులను పరిశీలించడం జరిగింది మరియు అక్కడ ఉన్నటువంటి వీధిలోని జనాలకు మరుగు దొడ్లు గురించి మరియు వ్యక్తిగత ఇంకుడు గుంతలు అవగాహన కల్పించడం



జరిగింది తదనంతరం సచివాలయం విజిట్ చేసి అక్కడ ఈ శ్రమ రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నా ఉపాధి హామీ వేతనదారులతో మాట్లాడుతూ ఈ శ్రమ వలన కలిగే ఉపయోగాలను వారికి వివరించడం జరిగింది.

# బొబ్బిలిలో గోత్ సెంటర్ పరిశ్రమ స్థాపించాలి

## చంద్రబాబు నాయుడుకు బీసీ సెల్ ఉపాధ్యక్షులు కుర్రోతితిరుపతిరావు వేడుకోలు

**రామభద్రపురం, ఫిబ్రవరి 14,మేజర్ న్యూస్ :**



బొబ్బిలి గోత్ సెంటర్ లో కొత్త పరిశ్రమలు స్థాపించే విధంగాసోరవ తీసుకోవాలని జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కుర్రోతి తిరుపతిరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు ఈ మేరకు శుక్రవారం అమరావతిలో సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి ఆయన మాట్లాడారు ఉపాధి లేక ఈ ప్రాంతంలో ఎంతోమంది యువతి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నో ఏళ్ల నుంచి నిరూప యోగంగా గో తి సెంటర్ లో పరిశ్రమలుస్థాపించాలని కోరారు వందలాది ఎకరాలు నిరుపయోగంగా ఉందని ఎటువంటి పరిశ్రమ స్థాపన వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అన్నారు అలాగే జిల్లాలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి జిల్లా సమస్యలు కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్ట విజయ ది%శీ%దువు మోగించడానికితెలుగు కార్యకర్తలు నాయకులు ఐకమత్యంగా పనిచేయని ఆయన సూచించారు ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూచించరు అలాగే జిల్లాను పారిశ్రామిక అభివృద్ధికి చేస్తాని ప్రాధాన్యపరంగా సమస్యలు పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్ సుజీ యకృష్ణ రంగారావు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన ఆధ్వర్యంలో నియోజవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆయన తెలిపారు గత వైసిపి ప్రభుత్వం హాయంలో ఆర్థికంగా తీసిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిలో పెడుతున్నారని ఎంతో దూరదృష్టి కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ కు ఉండడం ఎంతో రాష్ట్ర ప్రజలకు ఎంతో అదృష్టమని ఈ సందర్భంగా కరోతి తిరుపతిరావుఅన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పద్మావతి విస్తృత ప్రచారం.!

**నక్కపల్లి, ఫిబ్రవరి 14,మేజర్ న్యూస్ :**



పాయకరావుపేట నియోజకవర్గం లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎస్–ఎస్ పద్మావతి శుక్రవారం వివిధ మండలాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలపై పనిచేస్తానని వారితో మాట్లాడి హామీ ఇచ్చారు. ఆమెతో పాటు పలు ఉపాధ్యాయులు ఉన్నారు.

# గంజాయి నిరోధానికి పటిష్టమైన చర్యలు

## ముమ్మరంగ వాహనాలు తనిఖీలు

**రామభద్రపురం, ఫిబ్రవరి 14,మేజర్ న్యూస్ :**



మండలంలో గంజాయి అక్రమ రావాణాకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై వెలమల ప్రసాద్ తెలిపారు మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం వాహనాలు తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణా చేసిన వినియోగించిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఇప్పటికే గంజాయి నిర్మూళనకు గ్రామాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేసామని పట్టుబడిన వారికి గట్టి సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు అలాగే మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు దీనివలన వాహనాదారులతో పాటు కుటుంబాలు కూడా నాశనం అవుతాయని హెచ్చరించారు ఈ తనిఖీలో స్థానిక పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు

# క్రికెట్ పోటీలు ప్రారంభం..!

**నక్కపల్లి, ఫిబ్రవరి 14,మేజర్ న్యూస్ :**
మహాశివరాత్రి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని రాజయ్యపేటలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు శుక్రవారం ప్రారంభించారు. పోటీల్లో అనేకమంది జట్లు పాల్గొంటున్నారు. విజేతలకు మహాశివరాత్రి రోజున బహుమతులను పంపిణీ చేస్తామని జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిక్కి స్వామి తెలిపారు.



# ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అమ్మవారి యాత్ర విజయవంతం చేయాలి: ఆర్డీవో

**చీపురుపల్లి ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్:**
చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి యాత్ర మహోత్సవంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని ఆర్డీవో సత్యవాణి కోరారు. మార్చి 2, 3, 4,తేదీలలో చీపురుపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించనున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ఉత్సవాలను నిర్వహించేందుకు చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిని జి.వి. సత్యవాణి, డీఎస్పీ రాఘవులు ఆధ్వర్యంలో శుక్రవారం కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మండల స్థాయి అధికారులు, ఆలయ కమిటీ, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులతో, జాతర ఏర్పాట్లు పై సమీక్ష నిర్వహించారు. దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాసరావు సారథ్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆర్డీవో సత్యవాణి పాల్గొని మాట్లాడారు. చీపురుపల్లిలో మూడు రోజులు పాటు జరగనున్న జాతర మహోత్సవాలకు లక్షలాదిమంది భక్తులు హాజరు కానున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రత్యేకించి పారిశుద్ధ్యం, వైద్యం, త్రాగునీటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు, అదేవిధంగా విద్యుత్ శాఖకు సంబంధించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి.ఎస్ రాఘవులు మాట్లాడుతూ మూడు రోజులు పాటు చీపురుపల్లి పట్టణంలో జరగనున్న జాతర మహోత్సవాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 700 మంది సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. జాతర జరిగే ప్రాంతంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీతో పాటు అధికారులకు డిఎస్పీ సూచించారు. జాతర జరిగే ప్రాంతంలో ప్రైవేటు వ్యక్తులు డ్రోన్లు ఎగరవేయకూడదని వాటిని నిషేధిస్తున్నామని



ఈ సందర్భంగా డిఎస్పి వివరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పక్షాలకు సంబంధించి ఎటువంటి ప్రచార హోల్డింగులు, బ్యానర్లునర్లు ఏర్పాటు చేయకూడదని డిఎస్పి సూచించారు. నిబంధనలకు అతిక్రమించి ఏ ఒక్కరైనా బ్యానర్లు ఏర్పాటు చేస్తే వాటిని బలవంతంగా తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. జాతర జరిగే ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు కిరువైపులా ఏర్పాటు చేసుకునే షాపులను దూరంలో ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులు వాటిని కచ్చితంగా పాటించాలని డిఎస్పీ సూచించారు. ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తూ ఏ ఒక్కరైనా షాపులు ఏర్పాటు చేసినచో వారి పైన చర్యలు తీసుకుంటామన్నారు. జాతర ఉత్సవాల్లో భాగంగా ఎటువంటి అశ్లీల కార్యక్రమాలు, సాంస్కృతిక ఏర్పాట్లు జరపరాదని అదే విధంగా బోకాటలు, పేకాటలు నిషేధించబడతాయని డిఎస్పి వివరించారు. ప్రధానంగా జాతర జరిగే ప్రాంతాల్లో ఎటువంటి బెల్ట్ షాపులు లేకుండా కఠిన చర్యలు చేపడుతున్నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చక్రవర్తికి వివరించారు. తాగుబోతులు ఆకతాయిల కారణంగా జాతరలో ఎటువంటి అల్లర్లు జరపకుండా తగిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ కోరారు. సుమారు వందమంది వరకు ప్రత్యేక వాలంటీర్లను ఏర్పాటు చేయనున్నట్లు వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు కూడా జారీ చేయనున్నట్లు డిఎస్పి వివరించారు. జాతర సమయంలో గుంపులు గుంపులుగా భక్తులు దర్శనాలు జరుపుకునే సమయంలో ఎటువంటి తోపులాట్లు జరగకుండా వాలంటీర్లు సహకారం అందించాలన్నారు. ట్రాఫిక్ మల్లింపులకు సంబంధించి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు దీనికి సంబంధించి ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణలో బ్రాకెట్లు ఏర్పాటు చేయాలని డిఎస్పి సూచించారు. అధికారుల సమీక్ష లో అమ్మవారి జాతరకు సంబంధించిన ప్రచార గోడ పత్రికను ఆలయ ప్రాంగణంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్ రాజారావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు, స్థానిక నాయకులు రౌతు కామ నాయుడు, గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, విసనగిరి శ్రీనివాసరావు, గద్దె అనురాగ్, ఎస్సై ఎల్ దామోదర్ రావు, పంచాయతీరాజ్, విద్యుత్ వైద్య శాఖ అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.